E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 158 (కాంప్లిమెంటరీ కాపీ) 16-3 - 2024 పేజీలు : 12

Digital Edition




## ఎలక్టోరల్ బాండ్లపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన 'ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్' (%జుశ్రీవషిశీతీఖశ్రీ దీశీఅంం రాషష్త్రవఎవ%)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఏఎన్ఐ' వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో సూటిగా సమాధానమిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తాము తీసుకువచ్చామని, నిజాయితీగా అంగీకరించినప్పుడు వాళ్లు పశ్చాత్తాప పడతారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఈ పథకాన్ని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది. వివరాలు 2లో






## ఆగస్టు 15 నాటికి రైతు రుణమాఫీ: రేవంత్ రెడ్డి

నారాయణపేట: 'పాలమూరు బిడ్డను రైతుబిడ్డను పేదింటి బిడ్డను అలాంటి నేను ముఖ్యమంత్రిని అయితే ఎందుకు ఓర్వలేకపోతున్నారు? వివరాలు 2లో

## రైతు భరోసా, పంటల బీమా, రుణ మాఫీ పథకం విధి విధానాలపై కసరత్తు

రైతు భరోసా, పంటల బీమా, రుణ మాఫీ పథకం విధి విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఈ అంశంపై చర్చించారు. పంట రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని బ్యాంకులకు, పరపతి సంఘాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వివరాలు 2లో



## ఆఫ్ఘనిస్థాన్‌లో భారీ వర్షాలు: 33 మంది మృతి

హైదరాబాద్ : ఆఫ్ఘనిస్థాన్‌లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. ఆకస్మికంగా సంభవించిన ఈ వర్షాల వల్ల పలు ఘట నల్లో 33 మంది మృతి చెందగా..మరో 27 మంది తీవ్రంగా గాయపడ్డట్టు తాలిబన్ ప్రతినిధి అబ్దుల్లా జనన్ సైక్ వెల్లడించారు. వివరాలు 2లో




## వైన్ షాపులు బంద్...

హైదరాబాద్: సాధారణంగా ఏదైనా పండుగల సందర్భంలో వైన్ షాపులు బంద్ చేయడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. . శ్రీరామ నవమి పండుగ సందర్భంగా జంట నగరాల్లో వైన్ షాప్స్ మూసి వేయాలని హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఈనెల 17న ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఉదయం 6 గంటల వరకు వైన్, కల్లు, దుకాణాలు, రెస్టారెంట్లలోని బార్లు సైతం బంద్ చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో శాంతి భద్రతల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. హైదరాబాద్, సికింద్రాబాద్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహించనున్నట్టు సమాచారం. వేసవి కాలం కావడంతో మందు బాబు ఈనెల 16 వైన్ షాపుల ముందు బారులు తీరే అవకాశముంది. వివరాలు 2లో




## ఎమ్మెల్సీ కవితకు సీబీఐ స్పెషల్ కోర్టు వార్నింగ్.. అసలేం జరిగిందంటే..!?

దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులోఅరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కోర్టు ప్రాంగణంలో మీడియాతో కవిత మాట్లాడంపై.. ఆమె తరపు న్యాయవాది మోహిత్‌రావును సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా ప్రశ్నించారు. బెయిల్ పిటిషన్ దాఖలు సమయంలో కవిత న్యాయవాది మోహిత్‌రావును న్యాయమూర్తి ప్రశ్నించారు. వివరాలు 2లో




## ఈసారి నైరుతి రుతుపవనాలతో వర్షాలే వర్షాలు: ఐఎండీ



## సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పలువురు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. తాజాగా బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాజ్ మహమ్మద్, రవీందర్ రెడ్డి తదితరులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వివరాలు 2లో


వివరాలు 2లో

## వాటర్ లేని జంక్షన్! ఎండిపోయిన మిడ్ మానేరు

## ఎమ్మెల్సీ కవితకు సీబీఐ
## స్పెషల్ కోర్టు వార్నింగ్.. అసలేం జరిగిందంటే..!?

దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులోఅరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు (%మీజ ఖుజత్ష్రు%) సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కోర్టు ప్రాంగణంలో మీడియాతో కవిత మాట్లాడంపై.. ఆమె తరపు న్యాయవాది మోహిత్‌రావును సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా ప్రశ్నించారు. బెయిల్ పిటిషన్ దాఖలు సమయంలో కవిత న్యాయవాది మోహిత్‌రావును న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన కవిత లాయర్.. మీడియా అడిగితే మాట్లాడారని న్యాయమూర్తికి వివరించారు. ‘ కవిత ఏం చెప్పాలనుకున్నా.. విచారణ సమయంలో సీబీఐకి చెప్పాలి. అంతేకానీ ఇలా కోర్టు ఆవరణలో మాట్లాడటం మంచిది కాదు. మీ క్లయింట్‌కవితకు అలా మాట్లాడవద్దని వివరంగా చెప్పండి. ఒకవేళ మాట్లాడాలి అనుకుంటే కోర్టు బయట మాట్లాడాలి తప్ప.. కోర్టు ఆవరణలో, కారిడార్లలో మాట్లాడవద్దని ఆ విధంగా సూచించండి’ కవిత లాయర్ మోహిత్‌రావుకు న్యాయమూర్తి ఆదేశించారు. ఇవన్నీ నిశితంగా విన్న మోహిత్ రావు.. సూచనలన్నింటినీ కవితకు చెబుతానని న్యాయమూర్తికి తెలిపారు.

**సీబీఐ కాదు.. బీజేపీ!**

కోర్టుకు వచ్చేముందు మీడియాతో మాట్లాడిన ప్రతీసారి దర్యాప్తు సంస్థలు, బీజేపీ గురించి ఏదో ఒకటి కవిత మాట్లాడుతూనే ఉన్నారు. ఇవాళ కూడా.. కవిత మాట్లాడుతూ ఇది సీబీఐ కస్టడీ కాదు.. బీజేపీ కస్టడీ అంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. బీజేపీ నేతలు బయట మాట్లాడుతున్న విషయాలనే లోపల అధికారులు తనను ప్రశ్నిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. అడిగిన విషయాన్నే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని మీడియా ముఖంగా సీబీఐపై కవిత మండిపడ్డారు. కవిత ఇలా మాట్లాడటాన్ని సీబీఐ స్పెషల్ సీరియస్‌గా తీసుకుని పైవిధంగా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది.

**మళ్లీ కస్టడీ.. జైలుకే!**

కాగా.. రౌస్ అవెన్యూ కోర్టులో కవిత బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. కవిత బెయిల్ పిటిషన్‌పై దర్యాప్తు సంస్థ సీబీఐకి రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ నెల 20 లోపు కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. ఇదిలా ఉండగా.. కవిత బెయిల్ పిటిషన్‌పై ఈనెల 22 ఉదయం 11గంటలకు విచారణ జరుపుతామన్న సీబీఐ కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా వెల్లడించారు. కవితకు ఈ నెల 23 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ రౌజ్ అవెన్యూలోని సీబీఐ స్పెషల్ కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించాలని సీబీఐ కోరగా.. కోర్టు 9 రోజుల కస్టడీకి మాత్రమే అనుమతి ఇచ్చింది. దీంతో కవితను మరోసారి సీబీఐ అధికారులు తీహార్ జైలుకు తరలించారు

## ఆగస్టు 15 నాటికి రైతు రుణమాఫీ: రేవంత్ రెడ్డి

నారాయణపేట: ‘పాలమూరు బిడ్డను రైతుబిడ్డను పేదింటి బిడ్డను అలాంటి నేను ముఖ్యమంత్రిని అయితే ఎందుకు ఓర్వలేకపోతున్నారు? ఎప్పుడూ దొరల బిడ్డనే ముఖ్యమంత్రి కావాలా? ఆ తర్వాత మనవడు కావాలా? పాలమూరు బిడ్డ మాత్రం కావొద్దా? మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునే శక్తి మాకు లేదా? కాగితాలపై సంతకం చేసే సత్తా మాకు లేదా?’ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నారాయణపేటలో ఏర్పాటు చేసిన జనజాతర సభలో ఆయన మాట్లాడుతూ%ౌ% కాంగ్రెస్ పార్టీలో దొరలకు టిక్కెట్లు ఇవ్వలేదని%ౌ% అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. పేదలు, బీసీ కులాలకు టిక్కెట్లు ఇచ్చామన్నారు.

మాదిగలకు ప్రాధాన్యత ఇచ్చాం

అధికారంలో ఉన్నప్పుడు మాదిగలకు అన్యాయం చేసింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. మాదిగలకు తమ ప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. వర్గీకరణకు పార్టీని ఒప్పించి బిల్లు పెట్టించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంద కృష్ణ మాదిగను అన్యాయంగా అరెస్ట్ చేస్తే గళమెత్తింది తానే అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో ముదిరాజ్ బిడ్డకు టిక్కెట్ ఇచ్చి మనం గెలిపించుకున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ముదిరాజ్ జనాభా పది శాతం ఉందని, కానీ వారికి కేసీఆర్ ఒక్క టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో 14 లోక్ సభ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇస్తామన్నారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ సీకి మార్చాలంటే కాంగ్రెస్ అభ్యర్థులు గెలవాలన్నారు. బంగ్లా రాజకీయాలను కుర్మ, యాదవులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. యాదవ బిడ్డ అనిల్‌కు తాము రాజ్యసభ ఇచ్చి గౌరవించామన్నారు.

బీఆర్ఎస్‌తో డీకే అరుణ కుమ్మక్కయ్యారని ఆరోపణ

నారాయణపేట ప్రజలు ఎన్నో ఏళ్లుగా రైలు కూత కోసం ఎదురు చూస్తున్నారని, కానీ ఈ ప్రాంతం నుంచి గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు ఎప్పుడూ రైలు కోసం కేసీఆర్‌ను అడగలేదని మండిపడ్డారు. ఇక్కడి బీజేపీ నేతలు కూడా ఇదే రైలు కోసం ప్రధాని మోదీని ఎప్పుడూ కలవలేదన్నారు. పాలమూరు %-% రంగారెడ్డికి ఒక్క పైసా అయినా డీకే అరుణ తెచ్చారా? అని ప్రశ్నించారు. డీకే అరుణ బీఆర్ఎస్‌తో కుమ్మక్కై రేవంత్ రెడ్డిని ఎలాగైనా ఓడించాలని కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. రూ.600 ఉన్న సిలిండర్‌ను మోదీ రూ.1200కు పెంచారని ఆరోపించారు. పదేళ్ల మోదీ పాలనలో పాలమూరు ఎండిపోయిందన్నారు.

మంత్రులు రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారు

ఎన్ని కష్టాలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జెండాలు మాత్రం వదలలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ దొరలకు, పెత్తందార్లకు టిక్కెట్ ఇవ్వలేదన్నారు. పేదలకు, బీసీ కులాల వారికి అధిక ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. ఇప్పటి వరకు 35 కోట్ల మంది ఆడపడుచులు ఉచిత బస్సుల్లో ప్రయాణించారన్నారు. వంద రోజుల్లో ఎన్నో హామీలు నెరవేర్చామని పేర్కొన్నారు. 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. మన మంత్రులు రోజుకు 18 గంటలు పని చేస్తూ కష్టపడుతున్నారన్నారు. కేసీఆర్ వందేళ్ల నాశనం చేస్తే తాము రాత్రింబవళ్లు కష్టపడి సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతలు బీఆర్ఎస్‌కు ఓటేశారని, ఇప్పుడు బీజేపీకి బీఆర్ఎస్ వేయాలనుకుంటున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు చీకటి ఒప్పందం పెట్టుకున్నాయన్నారు. చేవెళ్ల, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, జహీరాబాద్, భువనగిరి నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ డమ్మీ కార్యకర్తలను పెట్టి బీజేపీకి సహకరిస్తున్నారన్నారు. తన కూతురు కవితను జైలు నుంచి విడిపించేందుకు కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవాన్నిమోదీ వద్ద తాకట్టు పెట్టారని విమర్శించారు. మోదీ వద్ద బీఆర్ఎస్‌ను ఎందుకు తాకట్టు పెట్టారో ఆ పార్టీ కార్యకర్తలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఐదు నియోజకవర్గాల్లో బీజేపీకి ఓటు వేయాలని కేసీఆర్ చెబుతున్నారన్నారు.

ఆగస్టు 15 నాటికి రైతు రుణమాఫీ: రేవంత్ రెడ్డి

“ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు కేటాయించాం. బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులివ్వాలి. వారికి న్యాయం చేసేందుకే బీసీ కులగణనకు తీర్మానం చేశాం. భారాస ప్రభుత్వం పదేళ్లపాటు ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. కేసీఆర్ పదేళ్లలోనే వందేళ్ల విధ్వంసాన్ని సృష్టించారు. పాలమూరు బిడ్డ, పేదోడి బిడ్డ సీఎం అయితే దొరలు ఓర్వలేకపోతున్నారు. దొరలు మాత్రమే కుర్చీల్లో కూర్చోవాలా? పేద బిడ్డలు కూర్చోవద్దా? కేసీఆర్.. తర్వాత ఆయన కుమారుడు మాత్రమే సీఎం కావాలా? జైలులో ఉన్న బిడ్డను కాపాడుకునేందుకు భారాస పార్టీని మోదీకి తాకట్టుపెట్టారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల వద్ద ఉంచారు. భారాస ఓట్లన్నీ భాజపాకి మళ్లించాలని కేసీఆర్ చెబుతున్నారు. వందరోజులకే నన్ను గద్దె దించాలని కేసీఆర్ అంటున్నారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న మోదీని గద్దె దించాలని ఎందుకు అనడం లేదు. ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షల మేర రైతు రుణమాఫీ చేస్తాం” అని రేవంత్ అన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పలువురు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. తాజాగా బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాజ్ మహమ్మద్, రవీందర్ రెడ్డి తదితరులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క తదితరులు ఉన్నారు. అంతకుముందు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజగోపాల్ రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# వాటర్ లేని జంక్షన్!
# ఎండిపోయిన మిడ్ మానేరు

కాళేశ్వరం వాటర్ జంక్షన్‌కి కష్టకాలం
వాటర్ బ్యాలెన్సింగే అతి పెద్ద సమస్య
గోదావరి నుంచి నిలిచిపోయిన రివర్స్ పంపింగ్
మిడ్ మానేరుకు ఆగిపోయిన నీటి సరఫరా
ఎత్తిపోతలు లేక కానరాని గోదావరి నీళ్లు
మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం బ్యారేజ్‌లన్నీ ఖాళీ
నీళ్లు అడుగంటి పైకి తేలిన ముంపు గ్రామాలు
మల్టీ ఫేజ్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో కాళేశ్వరం కీలక పాత్ర
13 జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీటి లక్ష్యం
యాసంగిలో నీరందక ఎండిపోయిన పంటలు
వందలాది గ్రామాల్లో తాగునీటికి ఇక్కట్లు
హైదరాబాద్ మహానగరానికి తాగునీటి గండం తప్పదా?

స్పెషల్ డెస్క్

కాళేశ్వరం ప్రాజెక్ట్ లో మేడిగడ్డ, సుందిల్ల, అన్నారం మూడు ప్రధానమైన బరాజ్‌లు. వీటి ద్వారానే రివర్స్ పంపింగ్‌తో గోదావరి నీటిని పైకి తరలిస్తున్నారు. 2023 నవంబర్‌లో మేడిగడ్డ బరాజ్ పిల్లర్లలో పగుళ్లు గుర్తించారు. ఇది జరిగిన కొన్ని రోజులకే ఎగువన ఉన్న అన్నారం బరాజ్‌లో లీకేజీ సమస్యలు బయటపడ్డాయి. దీంతో ఈ మూడు బరాజ్‌ల నీటిని పూర్తిగా ఖాళీ చేశారు. ప్రస్తుతం ఎలాంటి నిల్వ, తరలింపు లేదు. దీంతో మిడ్ మానేరుకు కాళేశ్వరం నీరు ఆగిపోయింది. దీని ప్రభావం మిడ్ మానేరుతో లింక్ అయిన అన్ని రిజర్వాయర్లపై కనిపిస్తోంది. 27.5 టీఎంసీల సామర్థ్యం ఉన్న మిడ్ మానేరులో ప్రస్తుతం (ఏప్రిల్ 10 నాటికి ) 7.02 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ఇదే కారణంగా బ్యాక్ వాటర్ తగ్గిపోయి ముంపు గ్రామాలు కనిపిస్తున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ 5 మధ్య కాలంలో మిడ్‌మానేరు ప్రాజెక్ట్ నుంచి 10.37 టీఎంసీల నీటిని తాగు, సాగు నీటి అవసరాలకు ఇతర ప్రాజెక్ట్‌లకు తరలించారు. గతేడాది ఇదే సమయానికి మిడ్ మానేరులో 20.60 టీఎంసీల నిల్వలు ఉన్నాయి.

బ్యాలెన్సింగ్ రిజర్వాయర్

మిడ్ మానేరు ప్రాజెక్ట్ ఒక ‘బ్యాలెన్సింగ్ రిజర్వాయర్’. అంటే, ఇతర ప్రాంతాల నుంచి తెచ్చిన నీటిని ఇక్కడ నిల్వ చేసి అవసరం మేరకు మరో ప్రాంతానికి తరలించే అవకాశం ఉంటుంది. ఇలా తరలించగా ఖాళీ అయిన మేరకు మెయిన్ సోర్స్ ద్వారా తిరిగి దీన్ని నింపుకోవచ్చు. ఇలా అవసరం మేరకు నీరు నిల్వచేయడానికి, తరలించడానికి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు పనిచేస్తాయి. మరోవైపు, భారీ వరదల సమయంలో దిగువ ప్రాంతాలపై ఒత్తిడిని తగ్గించడం, ముంపు ప్రమాదం లేకుండా వరద సక్రమంగా కిందికి సాగిపోవడంలో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు కీలకంగా పనిచేస్తాయి.

మానేరు ప్రాజెక్టులు-వరద కాలువ

ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు పెద్ద నీటి వనరైన గోదావరి నదికి మానేరు ఉపనదిగా ఉంది. మానేరుకు ఒక ప్రత్యేకత ఉంది. ఇది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పుట్టి ఆ జిల్లాలోనే గోదావరిలో కలుస్తుంది. ఒక రకంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మానేరు గుండెకాయ వంటిదనే చెప్పుకోవాలి. కరీంనగర్ పట్టణం కూడా మానేరు నది ఒడ్డునే ఉంది. మానేరు నదిపై ఎగువ మానేరు (అప్పర్ మానేరు, మధ్య మానేరు (మిడ్ మానేరు), దిగువ మానేరు (లోయర్ మానేరు-ఎల్ఎండీ) .. ఇలా మొత్తం మూడు ప్రాజెక్టులున్నాయి.

**మిడ్ మానేరుతో శ్రీరాంసాగర్ లింక్..**

ఈ మిడ్ మానేరు రిజర్వాయర్‌కు మానేరుతో పాటూ శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వరద కాలువ (ఫ్లడ్ ఫ్లో కెనాల్) ప్రధాన నీటి వనరులు. సీజన్‌లో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ (ఎస్సారెస్పీ) మిగులు జలాలను మిడ్ మానేరుకు తరలించి 2 లక్షల ఎకరాలకు అదనపు ఆయకట్టు సృష్టించే ప్రణాళికలో భాగంగా అప్పటి ప్రధానమంత్రి పీవీ. నరసింహారావు చేతుల మీదుగా వరద కాలువ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది, 2010లో ఈ పనులు పూర్తయ్యాయి. ఈ కాలువ పొడవు 130 కిలోమీటర్లు. అయితే, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు ఎగువన గోదావరిపై మహారాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, చెక్ డ్యామ్‌లు నిర్మించడంతో నీటి లభ్యత తగ్గిపోయి ఎస్సారెస్పీ నిండటమే గగనం అయింది. ఈ పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తయి వినియోగంలకి వచ్చాక, గాయత్రి పంప్ హౌజ్ ద్వారా మిడ్ మానేరుకు నీరందుతోంది.

**లిఫ్ట్ ఇరిగేషన్‌లో కాళేశ్వరం కీలకపాత్ర**

కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా 13 జిల్లాల పరిధిలో 19 లక్షల ఎకరాలను సాగులోకి తేవాలన్నది తమ లక్ష్యంగా తెలంగాణ సాగునీటి పారుదల శాఖ ఒక నివేదికలో చెప్పింది. ఈ లక్ష్యం నెరవేర్చడంలో మిడ్ మానేరు ప్రాజెక్ట్‌ది కీలక భూమికగా భావిస్తారు. ఎందుకంటే కాళేశ్వరం నుంచి తరలించి తెచ్చే నీటిలో సుమారు 100 టీఎంసీల నీరు ఈ రిజర్వాయర్ గుండానే వెళ్లాలి. పూర్తిస్థాయి నిల్వ సామర్థ్యాలను బట్టి చూస్తే .. లోయర్ మానేరు (24 టీఎంసీ), అన్నపూర్ణ (3.5 టీఎంసీ), రంగనాయకసాగర్ (3 టీఎంసీ) , మల్లన్న సాగర్ (50 టీఎంసీ), కొండపోచమ్మ సాగర్ (15 టీఎంసీ)కు నీరు మిడ్ మానేరు నుంచే అందాలి. ప్రస్తుతం లోయర్ మానేరు డ్యామ్‌లో 5 టీఎంసీలు, అన్నపూర్ణలో 0.8 టీఎంసీ, రంగనాయక సాగర్‌లో 0.85 టీఎంసీ, మల్లన్న సాగర్ 9.56 టీఎంసీలు (ఏప్రిల్ 10 నాటికి) నీటి నిల్వలున్నాయి. ఇక.. కాళేశ్వరం (మేడిగడ్డ బరాజ్) ద్వారా 2019-23 వరకు 162 టీఎంసీల గోదావరి జలాలను తరలించారు. మొదటిసారి 2019-20 సీజన్ లో 61 టీఎంసీలు ఎత్తిపోస్తే, ప్రస్తుత సీజన్ (2023-24)లో కేవలం 8.9 టీఎంసీలు మాత్రమే తరలించారు. ఇదే కాళేశ్వరం నుండి 2019-2023 మధ్య కాలంలో గాయత్రి పంప్ హౌజ్ ద్వారా మిడ్ మానేరు కు అందిన నీరు మొత్తం 180 టీఎంసీలు.

**వ్యవసాయ శాఖ ప్రణాళిక ఇదే..**

వ్యవసాయ సీజన్ల వారిగా చూస్తే.. 2019-20 లో 66.44 టీఎంసీలు చేరితే, ఈ సీజన్ (2023-24) లో కేవలం 10.34 టీఎంసీలు మాత్రమే కాళేశ్వరం నుంచి పంపింగ్ అయ్యాయి. గతేడాది చూస్తే 31.3 టీఎంసీలు నీరు వచ్చింది. మేడిగడ్డ పిల్లర్లు కుంగడంతో అక్కడి నుంచి నీరు పంపింగ్ కాకపోవడం దీని వెనుక ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మిడ్ మానేరుతో ముడిపడి ఉన్న రంగనాయక సాగర్ కింద 1.14 లక్షలు, కొండపోచమ్మ సాగర్ కింద 2.85 లక్షలు, మల్లన్న సాగర్ కింద 8.33 లక్షల ఎకరాలు సాగులోకి తేవాలన్నది నీటి పారుదల శాఖ లక్ష్యం. అదే సందర్భంలో సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్ట్ ల గుండా నీటిని ఎస్సారెస్పీ వరకు తరలించాలన్నది ఆ శాఖ మరో ప్రణాళిక.

**యాసంగి పంటలకు పెద్ద దెబ్బ..**

కాళేశ్వరం, దానితో ముడిపడి ఉన్న ఈ ప్రాజెక్టలన్నింటి కింద, ముఖ్యంగా అన్ సీజన్‌లో (యాసంగి) కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల తాగు, సాగు, పారిశ్రామిక నీటి అవసరాలు ముడిపడి ఉన్నాయి. అలాగే మార్గమధ్యలో చెరువులు, కుంటలు నింపడానికి, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు అవసరాలు కూడా తీరాలి. ప్రస్తుత పరిస్థితుల్లో యాసంగి పంటలను కాపాడుకునేందుకు నీటిని విడుదల చేయాలన్న డిమాండ్ రైతుల నుంచి పెద్ద ఎత్తున వస్తోంది. కరీంనగర్, సిద్దిపేట జిల్లాల్లో రైతులు ఆందోళనల కూడా చేపట్టారు. ఇటీవలే లోయర్ మానేరు కింద పంటల కోసం 3 వేల క్యూసెక్కులు కాకతీయ కెనాల్ ద్వారా వదిలారు. సిద్దిపేట జిల్లాలో కూడవెల్లి వాగులోకి కొంత నీటిని వదిలారు. రైతుల ఆందోళన నేపథ్యంలో కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో గాయత్రి పంప్ హౌజ్ పంప్ లను కొద్ది సమయం నడిపి నీటిని వరద కాలువలోకి వదిలారు.

**హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలేనా?**

కాళేశ్వరంలో భాగంగా హైదరాబాద్ తాగు నీటి అవసరాల కోసం 30 టీఎంసీల నీరు కేటాయించారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లింక్‌గా డైరెక్ట్ పైప్ లైన్ ఒకటి వేశారు. సిద్దిపేట జిల్లా పరిధిలో ఈ పైప్ లైన్‌కే మరికొన్ని కనెక్షన్లు ఇచ్చారు. అయితే ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లోకి నీరు ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టల నుంచి రావాలి. ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాకాలం సీజన్ వస్తే తప్ప అది సాధ్యపడే పరిస్థితులు లేవు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా సుందిల్ల బరాజ్ నుంచి వచ్చే నీరు ఎల్లంపల్లికి చేరడం ఇప్పట్లో సాధ్యపడదు. దీంతో భవిష్యత్తులో హైదరాబాద్ తాగునీటి అవసరాలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.

## ఎలక్టోరల్ బాండ్లపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన ‘ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్’ (%జుశ్రీవష్ఠీశ్రీ దీశీఅం ూ్‌ఠవవ%)పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ‘ఏఎన్ఐ’ వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో సూటిగా సమాధానమిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నయని విమర్శించారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తాము తీసుకువచ్చామని, నిజాయితీగా అంగీకరించినప్పుడు వాళ్లు పశ్చాత్తాప పడతారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఈ పథకాన్ని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది.

“నిర్ణయాలు తీసుకోవడంలో లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. లోటుపాట్లు ఉంటే వాటిపై చర్చించి మెరుగుపరుచుకుంటాం. ఈ విషయంలోనూ (ఎలక్టోరల్ బాండ్ల పథకం) మెరుగుపరచుకునేందుకు ఎంతో అవకాశం ఉంది. ఈరోజు దేశాన్ని నల్లధనం వైపు మనం నెట్టేశాం. ఇది పశ్చాత్తాపపడాల్సిన విషయం. నిజాయితీ వాళ్లు ఆలోచించినప్పుడు ప్రతి ఒక్కరూ పశ్చాత్తాప పడతారు” అని మోదీ ఈ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని స్పష్టంచేశారు.

సంఘవ్యతిరేకులతో రాహుల్ ‘రహస్య ఒప్పందం’... మోదీ ఘాటు విమర్శ

ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పును విపక్ష పార్టీలు, పౌర సమాజం కార్యకర్తలు స్వాగతించారు. ఈ పథకం కింద అత్యధికంగా నిధులు అందుకున్న పార్టీలో బీజేపీ మొదటి స్థానంలో ఉందని విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ స్కీమ్ ద్వారా బీజేపీ అవినీతికి పాల్పడి అత్యధిక విరాళాలు అందుకుందని విపక్ష ‘ఇండియా’ కూటమి ఆరోపించగా, కేంద్రం పారదర్శకంగానే స్కీమ్ ప్రవేశపెట్టిందని, తమ కంటే విపక్ష కూటమికి వచ్చిన విరాళాలే ఎక్కువని బీజేపీ స్పష్టం చేసింది.

## రైతు భరోసా, పంటల బీమా,
## రుణ మాఫీ పథకం విధి విధానాలపై కసరత్తు

రైతు భరోసా, పంటల బీమా, రుణ మాఫీ పథకం విధి విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఈ అంశంపై చర్చించారు. పంట రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని బ్యాంకులకు, పరపతి సంఘాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.

హైదరాబాద్: రైతు భరోసా, పంటల బీమా, రుణ మాఫీ పథకం విధి విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (%జవీ =వఝత్ష్ర =వ఼఼఺%) ఆదేశాలతో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఈ అంశంపై చర్చించారు. పంట రుణాల రికవరీ కోసం రైతులను ఇబ్బందికి గురి చేయొద్దని బ్యాంకులకు, పరపతి సంఘాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. వానాకాలానికి సంబంధించి ఎరువులు, విత్తనాలను ముందుగా సిద్ధం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు. మార్కెట్ యార్డుకు తీసుకొచ్చే ధాన్యానికి గిట్టుబాటు ధర అందించేలా చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. పండ్ల పక్వం కోసం కార్బైడ్ ఉపయోగించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, శనగ, జొన్నల కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## నిరుద్యోగులకు శుభవార్త..
## 4,600 పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

%నవతెలంగాణ-హైదరాబాద్ : రైల్వేలో భారీ నియామక ప్రక్రియ మొదలైంది.. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) లో కానిస్టేబుల్, సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయడానికి ఇటీవలే నోటిఫికేషన్ విడుదలైంది. తాజాగా దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అర్హులైన అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని రైల్వే శాఖ కోరింది. ఆర్పీఎఫ్ లో మొత్తం ఖాళీలు 4,660 కాగా, వీటిలో కానిస్టేబుల్ పోస్టులు 4,208, ఎస్సై పోస్టులు 452 ఉన్నాయి. వివిధ విభాగాలలో ఖాళీల భర్తీకి రైల్వే శాఖ ఇటీవలే 14 వేల జాబ్ నోటిఫికేషన్స్ ప్రకటించగా.. తాజాగా ఆర్పీఎఫ్ లో ఖాళీల భర్తీకి ప్రస్తుతం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ రోజు (ఏప్రిల్ 14న) ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ మే 14 తో ముగియనుంది.

అర్హతలు: కానిస్టేబుల్ పోస్టులకు పదో తరగతిబీ ఎస్సై ఉద్యోగాలకు డిగ్రీ ఉత్తీర్ణత నిర్దిష్టమైన శారీరక ప్రమాణాలు తప్పనిసరి

వయసు: (2024 జులై 1 నాటికి) కానిస్టేబుల్ అభ్యర్థుల వయస్సు 18-28 ఏళ్లు ఎస్సై అభ్యర్థులకు 20-28 ఏళ్ల మధ్య (రిజర్వేషన్ ప్రకారం సడలింపు వర్తిస్తుంది) ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష (ఆన్‌లైన్) ఫిజికల్ ఎఫిషియెన్సీ ఫిజికల్ మెజర్‌మెంట్

దరఖాస్తు రుసుం: ఎస్సీ/ఎస్టీ/ఎక్స్ సర్వీస్‌మెన్/మహిళలు/ ట్రాన్స్‌జెండర్/ మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులకు రూ.250. జనరల్ అభ్యర్థులకు రూ.500 (పరీక్షకు హాజరైన అభ్యర్థులకు రూ.400 రిఫండ్)ప్రారంభ వేతనం: ఎస్సై రూ.35,400 కానిస్టేబుల్ రూ.21,700

## ఆఫ్ఘనిస్థాన్‌లో భారీ వర్షాలు: 33 మంది మృతి

హైదరాబాద్ : ఆఫ్ఘనిస్థాన్‌లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. ఆకస్మికంగా సంభవించిన ఈ వర్షాల వల్ల పలు ఘటనల్లో 33 మంది మృతి చెందగా..మరో 27 మంది తీవ్రంగా గాయపడ్డట్టు తాలిబన్ ప్రతినిధి అబ్దుల్లా జనన్ సైక్ వెల్లడించారు. రాజధాని కాబూల్‌తో పాటు పలు ప్రావిన్సులను ఆకస్మిక వరదలు ముంచెత్తాయని తెలిపారు. దాదాపు 200 పశువులు చనిపోగా, 600కు పైగా ఇళ్లు ధ్వంసమయ్యాయని చెప్పారు. అలాగే వరదల కారణంగా దాదాపు 800 హెక్టార్ల వ్యవసాయ భూమి, 85 కిలోమీటర్ల కంటే ఎక్కువ రోడ్లు దెబ్బతిన్నాయి. పశ్చిమ ఫరా, హెరాత్, దక్షిణ జబుల్, కాందహార్ ప్రావిన్సుల్లో అత్యధికంగా నష్టం వాటిల్లిందని తెలిపారు. దేశంలోని 34 ప్రావిన్సుల్లో దాదాపు 20 ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఈ ప్రావిన్సుల్లో రానున్న రోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురుస్తాయని అక్కడి వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ హిమపాతం, కొండచరియలు విరిగిపడటంతో 25 మంది మరణించారు. అఫ్ఘన్ తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో మార్పులను ఎదుర్కొంటోందని గతేడాది ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. శాస్త్రవేత్తలు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మరింత తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవడానికి ఆఫ్ఘన్ సిద్ధంగా ఉండాలని వార్నింగ్ ఇచ్చారు.

## ఈసారి నైరుతి
## రుతుపవనాలతో వర్షాలే వర్షాలు: ఐఎండీ

**హైదరాబాద్: మరి కొన్ని వారాల్లో దేశంలో నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) కీలక అంచనాలు వెలువరించింది. ఈ ఏడాది నైరుతి సీజన్ లో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. నైరుతి సీజన్ లో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 87 సెంటీమీటర్లు కాగా%ౌ% ఆ మేరకు విస్తారంగా వర్షాలు కురిసేందుకు 106 శాతం అవకాశాలు ఉన్నట్టు ఐఎండీ వివరించింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1 నాటికి కేరళ తీరానికి చేరుకుంటాయి. సెప్టెంబరు మాసం రెండో వారం నుంచి తిరోగమనం ప్రారంభిస్తాయి. దాదాపు నాలుగు నెలల పాటు దేశంలో అత్యధిక ప్రాంతాల్లో వర్షపాతాన్ని ఇస్తాయి. కాగా, 96 శాతం నుంచి 104 శాతం మధ్యన ఉంటే దాన్ని సగటు లేదా సాధారణ వర్షపాతంగా పిలుస్తారని, అంతకుమించితే దాన్ని సాధారణం కంటే అత్యధికం అంటారని ఐఎండీ స్పష్టత ఇచ్చింది. గత కొంతకాలంగా ఎల్ నినో పరిస్థితులతో క్షామ పరిస్థితులను చవిచూసిన భారత్ కు ఈసారి లా నినా పరిస్థితులు కలిసి వస్తాయని ఐఎండీ చెబుతోంది. లా నినాతో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.**

## గోపరాజుపల్లి లో లక్ష్మమ్మ అంతిమయాత్ర



భారీగా జన సందేహం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 15 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో సంఘీశెట్టి లక్ష్మమ్మ అనారోగ్యం కారణంతో మృతి చెందడంతో ఆమె అంతిమయాత్రకు జన సందోహం రావడం విశేషణం లక్ష్మమ్మకు. కుమారులు లేకపోవడంతో. ఇద్దరు కూతుర్లు ఉండడం ఆమె అంతిమయాత్రకు తలకొరివి పెట్టడానికి బిడ్డలు ముందు నడవడం గ్రామ ప్రజలను కన్నీటి శోక సముద్రంలో మునిగిపోయారు అంతిమయాత్రకు బంధువులు గ్రామస్తులు భారీగా తరలివచ్చారు.

## వలస ఆదివాసీ పిల్లలకు బట్టల పంపిణీ



తిమ్మంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక ఏప్రిల్ 15 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి గడ్డం వెంకటేష్

ఆంధ్ర తెలంగాణ సరిహద్దు గ్రామమైన బండారుగూడెం గ్రామ పాఠశాలలో నివసిస్తున్న వలస ఆదివాసీ గిరిజన పిల్లలకు బట్టల పంపిణీ చేసిన తిమ్మంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తిమ్మంపేట పాఠశాల దాత జలగం లీలా సంతోష్ కుమార్ బాల్య స్నేహితుడు విష్ణు ప్రసాద్ ఈ బట్టలను అందజేయడం జరిగిందని,ముఖ్యంగా మారు మూల గ్రామాలల్లో ఎలాంటి సౌకర్యాలు లేకుండా విద్యను అభ్యశిస్తున్న వారికి సహాయం చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తిమ్మంపేట పాఠశాలకు దాతలు అందజేసిన వాటిల్లో ఇక్కడ అవసరాలు తీరిన తరువాత అత్యంత మారుమూల గ్రామాలను ఎంచుకొని బట్టలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు,స్థానికులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 15 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామం పోలపల్లి ఈశ్వరయ్య భార్య అనురాధ పోలేపల్లి ఈశ్వరయ్య చనిపోయిన సందర్భంగా వారికి ఆర్థిక సాయం 5000 రూపాయలు 50 కిలోల బియ్యం ఒక చీర ఆర్థిక సాయం చేసిన నల్ల మాస బిక్షపతి అండలు సోమవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## వలి భాష చలివేంద్రకేంద్రం ఏర్పాటు

భువనగిరి ఏప్రిల్ 15 వలిగొండ ప్రజ గొంతుక.ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో వలి భాష హజామ్ కుటుంబ సౌజన్యతో చలివేంద్రకేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేశారు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బీసీ సంఘం స్థాయిని యాదగిరి చలివేంద్రాన్ని ప్రారంభించారు ఎండల నేపథ్యంలో ప్రయాణికుల బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు యాదగిరి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బత్తిని బిక్షపతి గౌడ్ గంజి మహేష్ గంజి తిరుమలేష్ మచ్చ గిరి ఫరీద్ గౌస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ-భద్రాచలం రోడ్డు, రైలు పునఃప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాచలం రోడ్డు కొత్తగూడెం , భద్రాచలం రోడ్డు- విజయవాడ మధ్య ప్యాసింజర్ రైలును దక్షిణ మధ్య రైల్వే అధికారులు శనివారం పునఃప్రారంభించారు. ఈ రైళ్లను 21 వరకు నడిపిస్తామని ప్రకటించారు. విజయవాడలో మొదలుకానున్న ప్యాసింజర్ రైలు ఖమ్మం, డోర్నకల్, కారేపల్లి మీదుగా కొత్తగూడెం భద్రాచలం రోడ్డు వరకు నడుస్తుంది. తిరిగి కొత్తగూడెంలో మొదలై ఇదే మార్గం ద్వారా విజయవాడ చేరుకుంటుంది.

# ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి..

## నారి ఐలయ్య

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 15 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడుతున్న సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రజలను కోరారు సోమవారం పొద్దుటూరు గ్రామంలో సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో అనేక ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా నేటికీ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలబడి పోరాడుతున్న సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ కు ఓటు వేసి ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా గెలిపించాలని కోరారు మూసి పరివాహక ప్రాంతంలో కాలుష్య సమస్యతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని మూసి జల కాలుష్యాన్ని అరికట్టాలని మూసి పరివాహక ప్రాంతంలో గోదావరి జలాలను అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందని ప్రజల కోసం పోరాడే వారికి అవకాశం ఇస్తే సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుందని ప్రజలు ఒక్కసారి ఆలోచించి పదవుల కోసం ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ అభ్యర్థుల్ని ఓడించి సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు దేశంలో బిజెపి రెండోసారి అధికారం వచ్చిన తర్వాత పేదలు మరింత పేదలుగా మారారని రైతులు కూలీలుగా మారారని వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా



ప్రైవేటుపరం చేయడం కోసం బిజెపి చేస్తున్న ప్రయత్నాలను ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా ఎండగట్టాలని ప్రజల కోసం పోరాడే సిపిఎం ను ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం మండల కమిటీ సభ్యులు ఏలే కృష్ణ, శాఖ కార్యదర్శి పలుసం లింగం, సీనియర్ నాయకులు పలుసం బాలయ్య,గొలనుకొండోజు స్వామి, పెద్దబోయిన కాంతయ్య,బత్తుల నరసింహ ,పెద్దబోయిన శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## లంబాడీల ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలి.జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొయ్యూరు గ్రామంలో జి.ఎస్.పి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి హాజరై మాట్లాడుతూ.ఐదవ షెడ్యూల్ భూభాగంలో లంబాడీల ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.1976లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పక్క రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్,ఒరిస్సా,రాష్ట్రాలలో లంబాడీలు ఓసి, బీసీలు గా చాలమని అవుతుంటే తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీలుగా ఎలా కుల దృవీకరణ పత్రాలు పొందుతారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మహబూబాబాద్ ఎంపీ గా నామినేషన్ వేసి నైతిక హక్కు లంబాడీలకు లేదని ఒకవేళ నామినేషన్ వేసిన యడల లంబాడి అభ్యర్థులను ఆదివాసి గుడాల్లోకి రాకుండా అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు,దశాబ్దాల పాటు లంబాడీలు ఎంపీలు గెలిచి ఆదివాసీ గుడాలకు ఏం అభివృద్ధి చేశారని ఆయన అన్నారు.భద్రాచలం నుండి మహబూబాదుకు పార్లమెంటు సీటు తరలిస్తుంటే ఏ రాజకీయ పార్టీలు కూడా మాట్లాడలేదని, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పార్లమెంట్ సీటును లంబాడీల చేతిలో పెట్టిన ఘనత ఈ రాజకీయ పార్టీలదే అని ఆయన అన్నారు.ఏ బూర్జువా రాజకీయ పార్టీలను ఆదివాసి గుడిలోకి రానివ్వమని ఆయన ముక్తకంఠంతో ఆదివాసులకు



పిలుపునిచ్చారు. మహబూబాబాద్ గడ్డపై ఆదివాసి ఆకు పచ్చా జెండా ఎగరవేస్తమని ఆయన అన్నారు.ఈ సమావేశంలో గ్రామ పెద్ద పూనెం సమ్మయ్య,రవి,కనితి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా కటిక సమాజ్ ప్రధాన కార్యదర్శి డబ్బికార్ శ్రీనివాస్ మాతృమూర్తి లక్ష్మీబాయి దశదిన కర్మలో పాల్గొన్న ప్రముఖులు.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ఇబ్రహీంపట్నంకు చెందిన ఆలిండియా కటిక్ సమాజ్ ప్రధాన కార్యదర్శి డబ్బికార్ శ్రీనివాస్ మాతృమూర్తి లక్ష్మీబాయి మరణించడంతో సోమవారం వారి స్వగ్రామం ఆరుట్లలో దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కటిక సమాజ్ కార్యదర్శి మండికారి బాలాజీ,తెలంగాణ ఆరె కటిక ట్రస్ట్ ఛైర్మెన్ నర్సింగ్ రావు,అఖిల భారత ఆరె కటిక అన్నదాన లెట్ శ్రీశైలం, ఉపాధ్యక్షులు న్యాయవాది కళ్యాణ్ కార్ నర్సింగ్ రావు, కోశాధికారి అండేకార్ రాజారామ్,సురేష్,మండికారి జా%శీ%గీర్,హౌదేకర్ రఘు,నాగర్ కర్నూల్ జిల్లా ఆరె కటిక యువ నాయకులు పోకల్ కార్ రామోజీ,శంకర్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## కృష్ణా నది కోతిగుండం శ్రీశైలం బ్యాక్ వాటర్ ను పరిశీలించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



కృష్ణా నది కోతిగుండం శ్రీశైలం బ్యాక్ వాటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పరిశీలించారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లాలో నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల కలెక్టర్లు ఉదయ్ కుమార్, తేజస్ నందలాల్ పవర్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి సందీప్ కుమార్ సుల్తానియా రిజర్వాయర్లో నీటిలభ్యతను పరిశీలించారు.కృష్ణానది శ్రీశైలం బ్యాక్ వాటర్ కోతిగుండం వద్ద నీటి నిలువలను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించి నీటి లభ్యత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో జిల్లా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా నీటిని ఎత్తిపోతలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని అయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ నాగర్ కర్నూలు జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారించేందుకు తీసుకున్న చర్యలను ఆయనకు వివరించారు.ఆయన వెంట మిషన్ భగీరథ అధికారులు తదితరులు ఉన్నారు.

## టైం పాఠశాలలో" కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలు"




ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ హాలియానల్లగొండ జిల్లా స్థానిక హాలియా పట్టణంలోని టై0పాఠశాలలో కిండర్ గార్డెన్గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ను పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి విద్యార్థులకు శుభాకాంక్షలు.

తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కిండర్ గార్డెన్ చదివేవిద్యార్థినీ, విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు నృత్యాలు ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కత్తికోటిరెడ్డి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు, తల్లిదండ్రులుపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## శ్రీరామ నవమి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

కోటి కాంతుల వెలుగులు...
ఊరువాడ సంబరాలు...
పేద,ధనిక ఐక్యతకు స్ఫూర్తి...
చెడుపై విజయానికి సంకేతగా...
ఘనంగా జరుపుకునే జాతర...
జరగాలి ఊరు వాడలో
సంబరంగా...
మన ఐక్యతకు స్ఫూర్తి ఈ శ్రీ
రామనవమి ...
చల్లని దీవెనలు అందించే తల్లి...
శ్రీ మూర్తులకు ఆదర్శంగా నిలిచిన
అమ్మ...
మన జీవిత ఆశయాలను...
నెరవేర్చి కల్పవల్లి సీతమ్మ తల్లి...
ఐశ్వర్యాలకు సిరిసంపదలకు...
నిత్యం నిలయమై వెలిగే తల్లి...
అంబరానంటే సంబరాలు...
ధూప దీప నైవేద్యాలతో...
నివేదనలను గైకొనుమమ్మ...
మా ఇంటి విలవేల్పు ఓ సీతమ్మ...
మంగళ హారతులను గైకొనుమమ్మ..
మమ్ములను దీవించు మామ్మ...
దివ్య మంగళ స్వరూపిణి...
మీ దీవెనలు మాపై ఉండాలి...
సంతోష సంబరాలు సాగాలి...
ప్రకృతి అందాలు
ప్రతిబింబించేలా...
ఈర్ష్య,దేశాలు అంతరించాలి...
ప్రేమ,ఆప్యాయతలు కలగాలి...
నీతి,నిజాయితీ వెలగాలి వెలగాలి...
కొత్త కాంతులు రావాలి కలగాలి...
ప్రతి ఇంటిలో సంతోషం ఉండాలి...
ఈ జాతర పండుగ సంతోషం
సాగాలి...
ప్రతి ఇంటా అంగరంగ వైభంగా
జరగాలి..

# నారాయణపేట జన జాతర సభకు 120 వాహనాల్లో ముదిరాజులు..





షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
పండగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమానికి తరలింపు
ఎమ్మెల్యే శంకర్ తదితర నేతలు

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

నారాయణ పేట జన జాతర సభ కోసం నియోజకవర్గంలోని స్థానిక ఎమ్మెల్యే శంకర్, ముదిరాజు సంఘం నేతలు అంటే రాములు నల్లమోని శ్రీధర్ తదితరుల ఆధ్వర్యంలో 120 వాహనాల్లో పెద్ద ఎత్తున నారాయణపేట లో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు బయలుదేరి వెళ్లారు. స్థానిక పండగ సాయన్న విగ్రహం వద్ద ముదిరాజుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి తదితర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వాహనాలను జండా ఊపి ఎమ్మెల్యే శంకర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిలు మాట్లాడుతూ.. 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. క్యాబినెట్ నిర్ణయం పై గతంలో పెద్ద ఎత్తున ముదిరాజులు హర్షం వ్యక్తం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం చిత్ర పటానికి ముదిరాజు బిడ్డలు క్షీరాభిషేకం చేశారని గుర్తు చేశారు. ఇందిరమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారన్నారు.

## ఉపాధ్యాయురాలికి తెలుగు వెలుగు జాతీయ పురస్కారం



హైదరాబాద్ త్యాగరాయ గానసభలో ఉగాది జాతీయ పురస్కారం.,

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్ పట్టణానికి చెందిన గురుదేవి కి విద్యా రంగంలో విశిష్ట సేవలతో పాటు పలు సేవా కార్యక్రమాలలో అందించినందుకు గాను తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు మయూరి జాతీయ పురస్కారాన్ని అందజేశారు.గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఉపాధ్యాయవృత్తిలో విద్యార్థులకు విద్యను అందిచడమే కాకుండా పలు సామాజిక కార్యక్రమాలలో కూడా సేవలు అందించడం విశేషం.ప్రస్తుతం పట్టణంలోని మేధా హైస్కూల్లో ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న గురుదేవికి ఉగాది పురస్కారాన్నీ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఇందులో భాగంగా

ఉగాది పురస్కారాన్నీ సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ , తెలుగు వెలుగు సాహితి వేదిక గౌరవ అధ్యక్షులు వంగాల శాంతి కృష్ణ ఆచార్యల చేతుల మీదుగా పురస్కారాన్నీ, జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో హైకోర్టు రిటైర్డ్ జడ్జి చంద్రకుమార్ , తెలుగు వెలుగు సాహితి వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ సమన్వయకర్త మానపాటి ప్రదీప్ కుమార్ తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు కర్నేకంటి వెంకటరమణ,విశ్రాంత ఐఏఎస్ జాతి ఆఫీసర్ మానేపల్లి సుబ్రహ్మణ్యం,సెంట్రల్ యూనివర్సిటీ గ్రంథాలయ అధికారి డాక్టర్ ముత్తోజు కనకాచారి ల చేతుల మీదుగా పురస్కారాన్ని ఆమె అందుకున్నట్టు తెలిపారు.

# పనులు పూర్తయిన ప్రారంభం కానీ పల్లె దవాఖానా

# ఇంకా ఎన్ని రోజులు ఈ ఎదురుచూపులు?

ప్రజా గొంతుక న్యూస్/ ఏప్రిల్ 15/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం, చుంచుపల్లి )పల్లె దవాఖాన కొరకు నిర్మించిన బిల్డింగ్ను ప్రారంభించకపోవడంతో అక్కడక్కడ బీటలు వారి శిథిలవస్థకు చేరుకునే పరిస్థితి నెలకొంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లె దవఖానా ప్రారంభోత్సవం కాకపోయేసరికి ఏరియాలోని సింగరేణి క్వార్టర్లో పల్లె దవాఖానను నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొన్నవి. క్వార్టర్లో సరైన వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నామని వైద్య సిబ్బంది ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో నివసిస్తున్న పేద ప్రజలు జ్వరం, జలుబు, దగ్గు వంటి అనారోగ్య కారణాలు ఏమైనా ఉంటే హాస్పిటల్ కు వెళ్లాలంటే నాలుగైదు కిలోమీటర్లు దూరంలో ఉన్న పెనగడప గ్రామ పంచాయతీలు ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వెళ్లవలసి వస్తుంది . లక్షలు ఖర్చుపెట్టి నిర్మించిన పల్లె దవాఖాన నిర్మాణం పూర్తయి ప్రారంభానికి నోచుకోక ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంతో అంత దూరం వెళ్లాలంటే ప్రజలకు ఇబ్బందులు రవాణా సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారు. అంత దూరం వెళ్లి చికిత్స చేసుకోవాల్సి వస్తుందని స్థానిక ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పల్లె దవాఖానను సిమెంట్ స్టోర్రూమ్ గా వాడుతున్న వారి పైన వారికి సహకరించి వారి పైన చర్యలు తీసుకొని ఈ దవాఖాన కు బిల్లింగ్ పనులు పూర్తయి కరెంటు ఒకటి లేక పోవడంతో ప్రారంభానికి కావట్లేదని కరెంటు పనులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ' ప్రజా గొంతుక ' ప్రతినిధి కంచి యోహాన్ వివరణ కోరగా సదరు కాంట్రాక్టర్ పనులు నిలుపుదల చేయడం వల్ల ధన్బాద్ 1, త్రీ ఇంక్లైన్, పెనుబల్లి, పంచాయతీలో పల్లె దవఖానాలు పూర్తి కాలేదు. నోటీసులు జారీ



చేద్దామన్నా అగ్రిమెంట్ లో తప్పుడు అడ్రస్ ఇవ్వడంతో నోటీసులు జారీ చేయలేకపోవడంతో అతని టెండర్ను క్యాన్సిల్ చేసినట్లు తెలిపారు. పల్లె దవాఖానలు, కరెంట్ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని ఆయన అన్నారు.

## రాసోల్ గ్రామంలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి పాటిల్ ఇంటింటికి ముమ్మారంగా ప్రచారం



ప్రజా గొంతుక న్యూస్

ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గ తడ్కల్ మండలంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ గారితో కలిసి తడ్కల్ మండల పరిధిలోని రాసోల్ గ్రామం 55 వ పోలింగ్ బూత్ లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప మరియు అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు మండల నాయకులు భూత్ అధ్యక్షులు కలిసి గడపగడపకి ప్రచారం చేయడం జరిగింది బీజేపీ నాయకులు మధు, జనార్దన్ బీజేపీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు : ఐజీ ఏవీ రంగనాథ్

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



వడ్డీ వ్యాపారులు ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్టీజోన్%-%1 ఐజీ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. కొంత మంది వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి వేధింపులకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. డబ్బు చెల్లించని వారి నుంచి బలవంతంగా ఇల్లు, పొలాల పత్రాలను తీసుకుంటున్నట్టుగా ఫిర్యాదులు అందడంతో ఆదివారం రంగనాథ్ స్పందించారు.

మల్టీజోన్%-%1 జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులు, సంస్థల ప్రాంగణాల్లో జిల్లాల ఎస్పీలు సోదాలు చేపట్టారు. ఈ మేరకు ఐజీ ఆఫీసు ప్రెస్ నోట్ వెలువరించింది. దాడుల్లో వడ్డీ వ్యాపారుల ఇండ్లు, సంస్థల నుంచి పెద్ద మొత్తంలో నగదు

బంగారం, విలువైన డాక్యుమెంట్లు, చెక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని కోర్టుల్లో అందజేయడంతో పాటు డబ్బును ఇన్ కంట్యాక్స్ అధికారులకు అప్పగిస్తామని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే 3 రోజులుగా దాడులు చేపట్టామని వెల్లడించారు.

## రూట్ మ్యాప్ కోసం క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయండి.రోహిత్ రాజు ఐపిఎస్

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాద్రి కొత్తగూడెం పోలిస్ శ్రీరామనవమి ఉత్సవం-2024 సందర్భంగా భద్రాచలంలో మీకు స్వాగతం.ట్రాఫిక్ రూట్,పార్కింగ్ స్థలాలు,తలంబ్రాలు %డ% లడ్డూ ప్రసాదం స్టాల్స్ మరియు కల్యాణమండపం యొక్క సెక్టార్ ప్లాన్‌కు సంబంధించిన పూర్తి సమాచారం కోసం:ఇవ్వబడిన %ఌ=% కోడ్ ని స్కాన్ చేయండి.రోహిత్ రాజు ఐపిఎస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీఅద్వర్యం లో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

ప్రజాగొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి



రెడ్ క్రాస్ హనుమకొండ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరాపెల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ లో వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ : పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి : బొమ్మినేని పాపిరెడ్డి ల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలనందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగుతుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని, ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు.
ఈ ఆరోగ్య శిబిరము ఊసగోయిన ప్రకాష్ అధ్వర్యంలో నిర్వహించారు
ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు : డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్, ఉప సర్పంచ్: మ్యకల వెంకన్న, రెడ్ క్రాస్ సిబ్బంది : గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, రజాకర్, జక్కోజు నరసింహ చారి, పోశాలు, నాయకులు:పొన్నాల మురళీ, నేతుల మోహన్, గజ్జెల రమేష్, గొల్లిపెల్లి రవీందర్, పోగుల శ్రీకాంత్, చిటుకురి అనిల్, సిదిమల్ల వెంకటేష్, కొక్కొండ సమ్మయ్య, బొల్లి సుమన్, రంగు మనిదీప్ గౌడ్, అంబాల రాజ్ కుమార్, బొల్లంపెల్లి రాజ్ కుమార్, పోల్నేని రాజయ్య, పామెర నారాయణరావు, గూళ్ళ పూర్ణ చందర్, కొమ్ముల రవీందర్, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో 134 మందికి షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందుల పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా గ్రామస్తులు హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం కు కృతజ్ఞతలు తెలిపారు.

## రామ దర్శనం కొరకు వచ్చే భక్తులకు ఆకలి తీర్చిన నృసింహ సేవా వాహిని..



-కాలినడకన వచ్చే భక్తులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ.

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: భద్రాచలం సీతారాముల కళ్యాణం కొరకు ప్రతి సంవత్సరం రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాదయాత్రగా వస్తుంటారు.అటువంటి భక్తులు ఎండలో ఇబ్బంది పడకుండా మార్గంలో అనేక చోట్ల కౌంటర్ లు ఏర్పాటు చేసి నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో మజ్జిగ మంచినీరు అందజేశారు. ఉదయం సుమారు ఐదువేల మందికి అల్పాహారం అందజేశారు. భక్తులు భద్రాచలం రామ దర్శనం తో పాటు కల్పవృక్ష నారసింహ స్వామివారిని దర్శించి తరిస్తున్నారని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రామ సేవలో భాగంగా రామభక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మనవంతు సేవలందించాలనే ఉద్దేశ్యం తో గత తొమ్మిది సంవత్సరాలుగా రామ సేవ చేస్తున్నామని సీతారాములకళ్యాణం వారం రోజుల ముందు నుండే రామభక్తులకు ప్రతి నిత్యం కొన్ని వందల మందికి ఆహారం, మజ్జిగ మంచినీరు అందిస్తున్నామని అలానే ఈ సంవత్సరం కూడా ఇంత గొప్ప సేవచేసుకునే అదృష్టం మాకు ఆ భద్రాద్రి రాముడు ప్రసాదించడం మా నృసింహ భక్తకుటుంబం చేసుకున్న పూర్వజన్మ సుకృతమని అన్నారు.ఈ కార్యక్రమం లో నృసింహ సేవా వాహిని సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ సన్నాహక సమావేశం ...

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...



నల్గొండ పార్లమెంటు పరిధిలోని నాగార్జునసాగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సన్నాక సమావేశం ఈనెల 16న సాయంత్రం నాలుగు గంటలకు హాలియాలోని లక్ష్మీనరసింహ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి తెలిపారు ఈ సమావేశానికి మాజీ మంత్రి గుంతకల్లు జగదీశ్వర్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి బిఆర్ఎస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు ఈ సమావేశానికి మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు విద్యార్థి ఉద్యమకారులు అభిమానులు అందరు హాజరు కావాలని కోరారు.

## లక్షల మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిద్దాం

**లొక్కుంట్ల ప్రవీణ్ ను ఓబీసీ సెల్ ఇన్చార్జిగా నియమించడం హర్షించదగ్గ విషయం**

**ఓ బి సి సెల్ జనగామ జిల్లా వైస్ చైర్మన్ చెరుకురి శ్రీనివాస్ యాదవ్**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం



భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా లొక్కుంట్ల ప్రవీణ్ ను నియమించడం హర్షించదగ్గ విషయమని ఓ బి సి సెల్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకురి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూపార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి పార్లమెంటుకు ఓబీసీ సెల్ నుంచి ఇన్చార్జిలను నియమిస్తూ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నుతి శ్రీకాంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా జనగామ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ లోకుంట్ల ప్రవీణ్ ను నియమించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడానికి ఓబీసీ సెల్ తరుపున పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి. పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడంలో బీసీల పాత్ర ఎక్కువగా ఉంటుందని ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బీసీల అందరు మద్దతు తెలిపి ఐదు లక్షల మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తామని తెలిపారు

## రాజ సింగ్ పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ కార్యక్రమం





ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ పరిగి పట్టణ కేంద్రంలో రాజసింగ్ యొక్క జన్మదినని పురస్కరించుకొని పరిగి పట్టణ కేంద్రంలో అభిమాన సంఘ కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు మరియు జ్యూస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజాసింగ్ లాంటి వ్యక్తి నిండు నూరేళ్లు జీవించాలని ఆ దేవుని ప్రార్థిస్తూ ఈ సమాజానికి హిందూ ధర్మానికి సేవ చేయాలని అభిమానులం అందరం కూడా ఆకాంక్షిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి పరిగి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి అంజనేయులు పరిగి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రమేష్ బిజెపి సీనియర్ నాయకుడు దోమ రమేష్ కుమార్, జిల్లా బీజేవైఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ బీజేపీ నాయకుడు హరి సాయి జై శ్రీరామ్ సుదర్శన్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## వనపర్తి మున్సిపాలిటీలో గతంలో జరిగిన అవినీతి,అక్రమాలపై లోకాయుక్త కు ఫిర్యాదు..

**వనపర్తి సామాజిక కార్యకర్త సంతోష్ కుమార్**

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా



వనపర్తి మున్సిపాలిటీ లో గతంలో జరిగిన అవినీతి అక్రమాల పై తెలంగాణ లోకాయుక్త, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడిస్)కు ఫిర్యాదు చేశానని సోమవారం వనపర్తి జిల్లా సామాజిక కార్యకర్త సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు,వనపర్తి మున్సిపాలిటీ పై ఒక దినపత్రిక లో వచ్చిన కాసుల తో కొలువులు అనే ఒక శీర్షిక ప్రచురితమైందని ఆయన తెలిపారు, వనపర్తి మున్సిపాలిటీలోని కొంత మంది ప్రజాప్రతినిధులు, అధికారులు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి గత రెండు సంవత్సరాల కిందట 22 మంది నుండి ఒక్కొక్కరితో కొంత డబ్బు తీసుకుని హరితహారం భాగంలో ఉద్యోగాల లో చేర్చుకొన్నారు, వారి సేవలను ఉపయోగించుకొని ఇప్పుడు గడువు ముగిసిందని చెప్పి వారికి జీతభత్యాలు చెల్లించకుండా,ఉద్యోగ భద్రత కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన చెప్పారు,ఈ అవినీతి కి కారణమైన అధికారులను, ప్రజా ప్రతినిధుల పై చట్టపరమైన చర్యలు తీసుకోని బాధిత 22 మంది కార్మికులకు న్యాయం చేయాలని లోకాయుక్త కు, ఉన్నతాధికారులకు పిర్యాదులు చేశానని ఆయన తెలిపారు,మున్సిపాలిటీలో గతం లో జరిగిన అవినీతి, అక్రమాలకు కారణమైన వారిని చట్టం ముందు నిలబెడతం అని ఆయన విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు

# గ్రేటర్ హైదరాబాద్ జంగమ సమాజ వెబ్ సైట్ ప్రారంభం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట లో

శ్రీ మహాయోగిని మాణిక్యేశ్వరి మాతా వేద పాఠశాలలో జంగమ సమాజం గ్రేటర్ హైదరాబాద్ వెబ్ సైట్ ప్రారంబించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కమిషనర్ లెబర్ డిపార్ట్మెంట్ ఆర్. చంద్రశేఖర్ వెబ్ సైట్ లాంచ్ చేసి సంఘం సమాజం ముందుకు వెళ్ళాలంటే ఐక్యత అంకిత భావం సేవా గుణం చాలా ముఖ్యమని అన్నారు. ఇందుకు సమాజంలో జర్నలిజం సహకారం పోలిసు రక్షణ రాజకీయ ప్రాధ్బలం చాలా అవసరమని అభిప్రాయపడ్డారు.

గ్రేటర్ హైదరాబాద్ జంగమ సమాజం అధ్యక్షులు శ్రీ జె.భద్రేశ్వర్ మాట్లాడుతూ ఈ వెబ్ సైట్ ద్వారా సమాజం బంధువులతో నేరుగా సంప్రదించే అవకాశం కలుగుతుంది అని చెప్పారు.వెబ్ సైట్ ను క్రియేట్ చేసిన మాంగళ్య మ్యాట్రిమోని వ్యవస్థాపకులు శివ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు చేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్. విశ్వేశ్వరయ్య, మహంతయ్య స్వామి, విశ్వనాథ్ స్వామి, మల్లికార్జున స్వామి, ఎర్ర స్వామి, విశ్వనాథ్, సిద్ధయ్య స్వామి, స్థానిక అర్చక పురోహితులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నిరాహార దీక్ష చేయుటకు అనుమతి ఇవ్వాలని వినతి



**ప్లాట్ కు అక్రమంగా అనుమతి ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలి**

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ పట్టణంలో బతుకమ్మ కుంట ఏరియా నందు సర్వే నెంబర్ 86 లో గల 20 వ ప్లాటు(216 గజాలు) రుద్రాంగి శ్రీశైలం పేరిట ఉండగా మున్సిపల్ అధికారులు వేరే వారిపై అనుమతులు ఇవ్వడం జరిగిందని దీనిపై సదరు ప్లాట్ యజమాని రుద్రాంగి శ్రీశైలం సోమవారం జనగామ ఆర్డీవో కార్యాలయంలో అక్రమంగా అనుమతి ఇచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారి పై చర్యలు తీసుకొని ఆ అనుమతి రద్దు చేయాలని,లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరంతరం నిరాహార దీక్ష చేయుట కొరకు అనుమతి ఇవ్వాలని ఆర్డీవో కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ఇట్టి ప్లాటు కు సంబంధించినది కోర్టులో కేసు నడుస్తున్న విషయం తెలిసి కూడా కబ్జా చేయుటకు చూస్తున్నా వారికి మున్సిపల్ అధికారులు ఏ విధంగా ఇళ్ళు కట్టుకొనుటకు పర్మిషన్ ఇచ్చారు అని,అదేవిధంగా ఇట్టి అక్రమాలపై జనగామ ఆదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్,జనగామ ఆర్డీవో లకు పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.దీనిపై తక్షణమే అధికారులు న్యాయ అన్యాయలు తెలుసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

## బొడ్రాయి ప్రతిష్ట మరియు రామాలయ శిఖర ప్రతిష్ట, మహొత్సవంలో పాల్గొన్న.... బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..
నాగార్జునసాగర్ నియోజకవర్గం
గుర్రంపోడు మండలం, కొప్పోలు గ్రామంలో దేవస్థాన కమిటీ
ఆహ్వానం మేరకుశ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహొత్సవ
ఆహ్వానం(బొడ్రాయి ప్రతిష్ట మరియు రామాలయ శిఖర ప్రతిష్ట)
మహొత్సవంలో పాల్గొన్న....
బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి
గ్రామస్తులతో కలిసి,బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు
నిర్వహించారు.తదనంతరం కొప్పోలు గ్రామంలోని శివాలయంలో
ప్రత్యేక పూజలో పాల్గొన్నారు బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో
భాగంగా కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
నిర్వహించారు
ఈకార్యక్రమంలో
జెడ్.పి.టి.సి గాలి సరితా రవికుమార్ గౌడ్, తిరుమలగిరి సాగర్
మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,తిరుగుడు లింగారెడ్డి,
బల్గూరి నగేష్ గౌడ్,యం.పి.టి.సి ఆవుల వెంకన్న శంకర్
గౌడ్,బొమ్ము శ్రీను,ఐతరాజు ఆగయ్య,ఆలయ ఛైర్మన్ పరమేశ్ గౌడ్,
రమేష్, నరేందర్,వెంకటేశం ,శంకర్, నరేష్ ,తేలుకుట్ల రవి,శివాజి
పంతులు, రామకృష్ణ, చంద్రశేఖర్ యాదవ్,అబ్దుల్ కరీం,గజ్జల
నాగార్జున రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, గజ్జల శివానంద రెడ్డి,పాశం
శ్రీనివాస రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,తూటిపల్లి రామకృష్ణ తదితరులు
పాల్గొన్నారు..

## ఇంటర్మీడియట్ విద్య కార్యదర్శి ని కలిసిన తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ బృందం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి శృతి ఓజ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 బృందం సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు ధన్యవాదాలు తెలియజేశారు. గత జనవరి మాసంలో కొత్తగూడెంలో ఇంటర్మీడియట్ మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ తరపున బోర్డు సెక్రటరీ శృతి ఓజా కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై ఆమె స్పందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మూల్యాంకన కేంద్రం ఏర్పాటుకు అనుమతించి విజయవంతంగా పరీక్ష మూల్యాంకనం నిర్వహించడంలో సహకరించిన శ్రీమతి శృతి ఓజా ను, ఇంటర్మీడియట్ బోర్డ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అధికారి శ్రీమతి జయప్రదను సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ మూల్యాంకనంలో పాల్గొన్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి త్వరితగతిన రెమ్యూనరేషన్ చెల్లించాలని, అధ్యాపకులకు, అధికారులకు, సిబ్బందికి సాధారణ బదిలీలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు %ఎ%. శ్రీనివాస్ డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నందికొండ వెంకన్న ,తోర్తి జాన్, జిల్లా నాయకులు వచ్చే%లా%. శ్రీనివాస్ నందికొండ సత్యేంద్ర కుమార్ మరియు రాష్ట్ర నాయకులు ఎం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంట్ శోభన్ బాబు, గోవర్ధన్, సంగీత, విశాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ.. జాగ్రత్తలపై అవగాహన



వేమనపల్లి ఏప్రిల్.15 (ప్రజా గొంతుక):-

వేసవికాలం నేపథ్యంలో రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతతో.. గ్రామాలలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా, సోమవారం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ సుబ్బారాయుడు.., వైద్య అధికారి డాక్టర్ రాజేష్, సిబ్బందిలకు అవగాహన కల్పించారు. వేమనపల్లి మండల కేంద్రంలోని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, గ్రామాలలో ఎప్పటికప్పుడు వడ దెబ్బ పైన ప్రజలను చైతన్య పరచాలని వైద్య సిబ్బందికి తెలిపారు. ఎండాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెల్లటి దుస్తులు ధరించాలి అత్యవసర సమయంలో బయటకు వెళ్ళాల్సి వస్తె గొడుగులు పట్టుకొని వెళ్ళాలి. అలాగే ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) నిమ్మరసం, మజ్జిగ లాంటి పండ్ల రసాలు తీసుకోవాలి. వీటితో పాటు నీరు ఎక్కువ త్రాగాలని, ఆల్కహాల్, టీ,కాఫీ శీతల పానీయాలు, తీసుకోవద్దని ఏమైనా ఆరోగ్య సమస్యలుంటే ఆరోగ్య కేంద్రానికి వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు.

## మార్మోగిన హనుమాన్ నామసంకీర్తన

**ుహనుమాన్ భక్తులకు భిక్ష అందజేత**

ప్రజా గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:



మండల కేంద్రంలోని శ్రీ మహాదేవ స్వామి ఆలయ ప్రాంగణ%శీ%లో సోమవారం జై హనుమాన్ ....జై జై హనుమాన్ అంటూ హనుమాన్ భక్తుల ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.ఈ సందర్భంగా రఘునాథపల్లి గ్రామానికి చెందిన యువకులు కోల్పుల నాగరాజు,కిషోర్ లు హనుమాన్ దీక్ష చేస్తున్న భక్తులకు భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి పిండిపోలు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ... హనుమాన్ చాలీసా పాటిస్తే దోషాలు తొలగి సకల శుభాలు కలుగుతాయని అన్నారు.ఆంజనేయ స్వామి దీక్షతో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ప్రతినిత్యం ఆలయంలో పూజలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,ఎంపీటీసీ సభ్యులు పేర్ని ఉషా రవి కురుమ,సీనియర్ జర్నలిస్టులు చింతకింది కృష్ణమూర్తి,కొలుపుల రవి,హనుమాన్ మాలదారులు సందీప్,అనిల్,సతీష్,రాజు, మహేందర్,మరాఠి శ్రీశైలం,సూర్యతేజ భక్తులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు....

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్
- కోతలు లేకుండా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో యాసంగి 2023-24 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఎటువంటి కోత లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రాజ సింగ్ పుట్టినరోజు పురస్కరించుకొని పండ్లు పంపిణీ కార్యక్రమం





ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ పరిగి పట్టణ కేంద్రంలో రాజసింగ్ యొక్క జన్మదినని పురస్కరించుకొని పరిగి పట్టణ కేంద్రంలో అభిమాన సంఘ కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు మరియు జ్యూస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజాసింగ్ లాంటి వ్యక్తి నిండు నూరేళ్లు జీవించాలని ఆ దేవుని ప్రార్థిస్తూ ఈ సమాజానికి హిందూ ధర్మానికి సేవ చేయాలని అభిమానులం అందరం కూడా ఆకాంక్షిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి పరిగి పట్టణ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు పరిగి పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రమేష్ బిజెపి సీనియర్ నాయకుడు దోమ రమేష్ కుమార్, జిల్లా బీజేవైఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ బీజేపీ నాయకుడు హరి సాయి జై శ్రీరామ్ సుదర్శన్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా లొక్కుంట్ల ప్రవీణ్ నియామకం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఇన్చార్జిలను నియమిస్తూ ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఇన్చార్జిగా జనగామ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ లొక్కుంట్ల ప్రవీణ్ ను నియమించడం జరిగింది.నియామక పత్రాలు అందుకున్న అనంతరం కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఓబీసీ సెల్ ఇంచార్జ్ లొక్కుంట్ల ప్రవీణ్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఓబిసి సెల్ ఇన్చార్జిగా నాకు అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి,మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ఓబీసీ సెల్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడానికి ఓబీసీ సెల్ తరపున పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడంలో బీసీల పాత్ర ఎక్కువగా ఉంటుందని ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బీసీలందరి మద్దతుతో ఐదు లక్షల మెజార్టీతో చామల కిరణ్ కుమార్ రెడ్డిని



గెలిపిస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ వెంకటేశ్వర్లు



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

మాజీ సీఎల్పీ నేతా కుందూరు జనా రెడ్డీ ఆదేశానుసారం గుర్రంపోడు ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ లో కి జిల్లా అద్యక్షకులు కేతావత్ శంకర్నాయక్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్ల ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా ఆర్గనైజ్ సెక్రటరి రంగినేని నారసింహ రావు మండల అద్యక్షకులు తగుళ్ల సర్వయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి మండలనాయకు లు రాధాకృష్ణ పంతులు చనమల్ల జగదీశ్వర్ రెడ్డి ఎస్ టి సెల్ అద్యక్షకులు గణేష్ నాయక్ పాల్వాయ్ మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా వర్ధన్ ఆశ్రమంలో పండ్లు పంపిణీ



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ పట్టణానికి చెందిన దేవరాజుల వెంకన్న కుమారుడు దేవరాజుల బాలశివుడు పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని వర్ధన్ ఆశ్రమంలో చిన్నపిల్లలకు నిరాశ్రయులకు అరటి పండ్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న దేవరాజుల బాలశివుడు కి అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఇప్పుడున్న యువత పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులకు ఆకలి తీర్చి జరుపుకోవడం చాలా సంతోషమని ప్రతి ఒక్కరూ భారతదేశంలో ఆకలిచావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సేవా కార్యక్రమంలో దేవరాజులు, వెంకటేష్,సోను,బాలు,శివుడు, అమ్మ ఫౌండేషన్ టీం బింగి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గుండేటి ఐలయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా...



### - ఆశీర్వదించిన మంత్రి , ఎమ్మెల్యేలు...

ప్రజా పెద్దపెల్లి :

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీదర్ బాబు ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు , మక్కన్ సింగ్ , వివేక్ వెంకటస్వామి , అడ్మూరి లక్ష్మణ్ కుమార్ , ప్రేమ సాగర్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

త్వరలోనే మంచి స్థాయిలో నిలబెడతామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఉద్యమకారులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ కు మద్దతు గా ఉన్నారు : ఎమ్మెల్యే





ప్రజా గొంతుక న్యూస్ / ఏప్రిల్ 15 /మంచిర్యాల్ నియోజకవర్గం :

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలవబోతున్నాడని మంచిర్యాల్ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. సోమవారం రోజున పెద్దపల్లి పట్టణ కేంద్రం లో నిర్వహించిన సమీక్షా సమావేశం లో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే సుస్థిర పాలన సాధ్యమని రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పరచడానికి సహకరించిన ప్రజలు పార్లమెంట్ ఎన్నికల లో కూడా మద్దతుగా ఉన్నారన్నారు. గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే దేశంలో అన్ని రంగాల లో అభివృద్ధి చెందడమే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు మేలు కలుగుతుందన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

మూడు నెలల్లో ముఖ్యమంత్రి మన్ననలు పొందిన ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రణాళిక బద్ధంగా చేస్తే ఏదైనా సాధ్యం అవుతుంది వనపర్తిలో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి పరిస్థితి నైనా ఎదుర్కొనే శక్తి నీ తీసుకువచ్చిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ముఖ్యమంత్రి మన్ననలను పొందిన ఎమ్మెల్యేగా వనపర్తి ఎమ్మెల్యే ప్రత్యేక గుర్తింపును పొందారని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి పేర్కొన్నారు సోమవారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పెద్దమందడి, ఖిల్లా ఘన్పపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి గొప్ప నిబద్ధతగల నాయకుడని ప్రజలకు మంచి చేయాలనే తపన తప్ప ఎక్కడ ఎలాంటి ఆలోచన లేని వ్యక్తులలో మేఘారెడ్డి ఒకరిని మల్లు రవి పేర్కొన్నారు

వనపర్తి నియోజకవర్గంలో మేఘా రెడ్డి నిర్వహించే కార్యక్రమాల వల్ల ప్రజలకు ఒక నమ్మకం కలుగుతుందని ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ఏ నాయకుడైన గొప్ప లీడర్ గా తయారవుతాడని ఆయన అన్నారు నేడు వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఒక శక్తిగా తయారైందని కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవడం ఎవరివల్ల కాదని ఆయన అన్నారుబి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను తెలుసుకోవడం ఒక నిబద్ధతగల నాయకుడికే సాధ్యమవుతుందని ఆయన అభివర్ణించారు 40 ఏళ్లుగా రాజకీయం చేసిన నాయకుడిగా గుర్తింపు ఉన్నా .. ప్రజల మన్ననలు పొందకపోతే అలాంటి రాజకీయ జీవితం చెప్పుకోవడానికి తప్ప దేనికి పనికిరాదని ఆయన అన్నారు రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రత్యామ్నాయ నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎదిగితే వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డికి ప్రత్యామ్నాయంగా మేఘ రెడ్డి నిలబడి విజయం సాధించారని ఆయన పేర్కొన్నారు ఒక ఎమ్మెల్యే నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి పనులు చేయాలో అలాంటి పనులు మేఘ రెడ్డి చేసి చూపుతున్నారని కేవలం ఏడాది కాలంలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందుతుందని ఆయన గంటపదంగా పేర్కొన్నారు

ఎంపీగా గెలిచిన వెంటనే వనపర్తి నియోజకవర్గాన్ని ప్రత్యేక అసెంబ్లీగా గుర్తింపు తీసుకువచ్చేందుకు మొదటి ప్రయారిటీగా వపర్తిని తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు భావితరాలకు ఉపయోగపడే విద్య, వైద్యం, భారీ నీటిపారుదల, రైల్వే లైన్, జాతీయ రహదారులు, స్కిల్ డెవలప్మెంట్ ,ఆర్మీ రిక్రూట్మెంట్ ,రిజర్వ్ పోలీసు, ఆర్మిక్రూట్మెంట్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యేతో కలిసి చేపడతానని ఆయన హామీ ఇచ్చారు

రైతులకు పంటల భీమా, రైతు రుణమాఫీని అందించేందుకు ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేశారని ఆయన అన్నారు బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పునాదులతో సహా కదిలిపోయిందని నాడెన్నడో పాలమూరు జిల్లాలో కట్టిన సరళ సాగర్ మాత్రం నేటికీ చెక్కుచెదరలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పనులకు ఇదే నిదర్శనం అని ఆయన అన్నారు అడవిలో ఉన్న ఆలయంలో ఉన్న రాముడి గొప్పదనం రాముడిదేనని కేవలం బిజెపి పార్టీ మాత్రమే రాముడు పేరు చెప్పుకొని తన రాజకీయ మనుగడను కొనసాగిస్తుందని అలాంటి పార్టీని నమ్మి మనం మోసపోకూడదని ఆయన అన్నారు రైతులకు రుణమాఫీ లేక





ఇబ్బందులు ఎదుర్కొంటుంటే దేశంలోని బడా బాబులు చేసిన కోట్ల రూపాయల అప్పులను మాఫీ చేసిన ఘనత కేవలం బిజెపికి మాత్రమే ఉందని మల్లు రవి విమర్శించారు

వనపర్తి నియోజకవర్గానికి మేఘారెడ్డి లాంటి ఎమ్మెల్యే ఉండగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజల ఇబ్బందులు తెలుసుకునేందుకు మేఘ రెడ్డి అహర్నిశలు శ్రమ పడుతున్నాడని. ఇందులో ఎలాంటి సందేహం లేదని, మెఘ రెడ్డి ని గెలిపించిన విధంగానే తనను కూడా ఎంపీగా గెలిపిస్తే ఇద్దరం కలిసి వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ఖిల్లాఘన్పపురం మండలం అల్లమాయపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈకార్యక్రమంలో పెద్దమందడి ఖిల్లాఘన్పపురం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పిటిసిలు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 71 వ శ్రీ రామనవమి ఉత్సవాల సందర్భంగా 6 వ రోజు అన్నదాన వితరణ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని 27 వార్డులోని పాత బీట్ బజార్ శ్రీ రామనవమి పందిరి వద్ద 71 వ శ్రీ రామ నవమి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఆరవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ప్రారంభించగా దాదాపు 650 మందికి అన్న ప్రసాద(అన్నదాన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సోమ హనుమంతరావు,ఐత శ్రీకాంత్,బచ్చు అశోక్,నందు బజాజ్,బుస్సా పాండు,గోవిందు లోహియా,కందుకూరు శ్రీనివాస్, హరిప్రసాద్,లోహియా సత్తు,శివరామకృష్ణ,ఎర్రం ప్రసాద్,కాసం సురేష్,మారం ప్రవీణ్ మరియు గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఎంట్రెన్స్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు చేయవలసిన భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, రిటర్నింగ్ అధికారి చాంబర్ ను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేయడం జరుగు తుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు.

నామినేషన్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని, సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ నుండి 100 మీటర్ల పరిధిలో ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం బందోబస్తు ఉండాలని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ కృష్ణ, ఎస్.ఐ, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్,



పోలీసు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు పకడ్బంది ఏర్పాట్లు...

- పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ

ప్రజా గొంతుక పెద్దపల్లి :

నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

సోమవారం పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నామినేషన్ స్వీకరణ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు.

నామినేషన్ల స్వీకరణ సమయంలో పరిశీలించాల్సిన పత్రాలు, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు, ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, తదితర అంశాలను కలెక్టర్ అధికారులకు వివరించారు.

లోక్ సభ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందు ప్రత్యేకమైన బ్యాంకు ఖాతా ప్రారంభించాలని, స్క్రుటిని ప్రారంభం కంటే ముందే అఫిడవిట్ కరెక్షన్స్, డిపాజిట్ సొమ్ము, కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుందని, స్క్రూటినీ కంటే ఒకరోజు ముందే అభ్యర్థి ప్రతిజ్ఞ తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం 2ఏ, అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.

అభ్యర్థుల ప్రతిపాదకులు తప్పనిసరిగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఓటర్లుగా ఉండాలని, అభ్యర్థి వయసు, కులం వివరాలు నామినేషన్ పేపర్ పై నమోదు చేయాలని, రాజకీయ పార్టీల తరఫున నమోదు చేసే అభ్యర్థులు వారి డిక్లరేషన్ ఫారం సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

అభ్యర్థి అఫిడవిట్ ఫారం 26 లో పార్టీ పేరు, పార్లమెంటరీ నియోజకవర్గం పేరు, రాష్ట్రం పేరు, ఓటరు జాబితాలో పార్ట్, క్రమ సంఖ్య వివరాలు, పెండింగ్ క్రిమినల్ కేసులు వివరాలు, ఆస్తులు వివరాలు, అప్పుల వివరాలు,వృత్తి, విద్యార్హతలు, మొదలగు అన్ని వివరాలు



పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు.

అభ్యర్థి దాఖలు చేసిన అఫిడవిట్లో ప్రతి పేజీ పై అభ్యర్థి సంతకం చేసి ఉండాలని, అఫిడవిట్ నోటరీ చేయాలని లేదా కమీషనర్/ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ప్రమాణం చేయాలని, అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు.

నామినేషన్ తీసుకున్న తర్వాత రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అఫిడవిట్ లో అన్ని కాలంలు నింపి ఉన్నాయా, ధృవీకరించిన ఓటరు జాబితా కాపీ (అభ్యర్థి ఇతర నియోజకవర్గ ఓటర్), ఫారం ఏ, ఫారం బీ , కుల ధ్రువీకరణ పత్రం , డిపాజిట్, ప్రతిజ్ఞ అంశాలను పరిశీలించి చెక్ లిస్ట్ జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు.

నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు వీలుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద సహాయ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు, ఎటువంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టంగా నామినేషన్ ప్రక్రియ సక్రమంగా జరగాలని, నామినేషన్ ప్రక్రియ లో పని చేస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశాన్ని శ్రద్ధతో పరిశీలించాలని, నిర్లక్ష్యం వహించరాదని అన్నారు ఈ సమావేశంలో తహసిల్దార్ లు, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో ధ్వజారోహణం



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా పర్ణశాలలో స్వామివారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అగ్ని మధనం, అగ్ని ప్రతిష్ట, మూర్తి కుంభ ఆవాహన, ధ్వజారోహణం, గరుడ ప్రసాద వితరణ, మహా నివేదన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సాయంకాలం స్వామి వారి తిరువీధి సేవ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా పాల్వంచకు చెందిన భక్తులు స్వరూప్, శ్రీదేవి దంపతులు 20 వేల రూపాయల విలువ గల, స్వామివారి తిరువీధి సేవలకు ఉపయోగించే రెండు ఛత్రాలను ఆలయానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు శేషం, కిరణ్ కుమార్ ఆచార్యులు, పొడిచేటి రామభద్ర ఆచార్యులు, సీతారామ అనుజచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజ ఆచార్, ఎం నరసింహా చార్యులు, ఆలయ సిబ్బంది రాము శివ ాదితరులు పాల్గొన్నారు.

## పుస్తక విక్రేతలు దరఖాస్తులు సమర్పించాలి...

బి డి.ఈ.ఓ. డి.మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

జిల్లాలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అన్ని మీడియముల ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించుటకు ఆసక్తి గల విక్రేతలు ఏప్రిల్ 26 లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పాఠశాల విద్యా సంచాలకుల ఆదేశాల ప్రకారం 2024-25 విద్యా సంవత్సరంలో అన్ని మీడియంలలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించుటకు ఆసక్తి గల విక్రేతలు తమ దరఖాస్తుతో పాటు వెయ్యి రూపాయల డిడి జిల్లా విద్యాశాఖ అధికారి, పెద్దపల్లి పేరున తీసి ఏప్రిల్ 26లోగా సమర్పించి అనుమతి పొందాలని అన్నారు.

అనుమతి లేకుండా ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## సిఎంఆర్ ధాన్యం మే 30 లోపు అందజేయాలి :: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 15 : సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లా లోని రైస్ మిల్లర్ యజమాను లతో సమావేశాన్ని నిర్వ హించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2023 -2024 ఖరీఫ్ సీజన్ సీఎంఆర్ ధాన్యం అందజేయాలని , ధాన్యం విషయం లో రైస్ మిల్లర్ల యజమానులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు.రబీ ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవాలని , కారణాలు చూపించి కోతలు విధిస్తే రైస్ మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ధాన్యం దిగుమతి చేసేకునే సమయం లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ధాన్యం వస్తె వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని , నాణ్యత ఉన్న ధాన్యం ఎలాంటి ఆటంకాలు లేకుండా దిగుమతి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సివిల్ సప్లై అధికారి రాంపతి , జిల్లాలోని వివిధ రైస్ మిల్లర్ల యజమానులు పాల్గొన్నారు.

## సింగరేణి గనుల వాటర్ ద్వారా త్రాగునీటి సరఫరాకు గల అవకాశాలను పరిశీలించాలి....



బి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సింగరేణి గనుల వాటర్ ద్వారా జిల్లాలో త్రాగునీరు సరఫరా చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు.

సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ్ శ్రీ తో కలిసి సింగరేణి బొగ్గు గనుల నుంచి పంప్ చేస్తున్న నీటిని త్రాగునీరుగా మలిచి సరఫరా చేసేందుకు గల అవకాశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఆర్జీ 1, ఆర్జి 2 , ఆర్జి 3 గనుల నుంచి ప్రతి రోజూ దాదాపు 132 ఎం.ఎల్.డి నీరు పంపింగ్ చేస్తున్నామని, వీటిలో సింగరేణి అవసరాలకు వినియోగించుకున్న తరువాత దాదాపు 100 ఎం.ఎల్.డి నీటిని వ్యవసాయ నిమిత్తం విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.

సింగరేణి ఆర్జి 1 నుంచి నీరు విడుదలయ్యే ఎర్ర చెరువు, నల్ల చెరువు, ఆర్జి 2 నుంచి నీరు విడుదలయ్యే జల్లారం వాగు, ఆర్జి 3 నుంచి నీరు విడుదలయ్యే బోక్కల వాగు నుంచి నీటిని త్రాగునీటి సరఫరా కు మళ్లించేందుకు గల అవకాశాలపై ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సింగరేణి బొగ్గు గనుల నుంచి వచ్చే నీటిని ఆర్వో ప్లాంట్ ద్వారా శుద్ధి చేసి ప్రస్తుతం అందుబాటులో ఉన్న పైప్ లైన్ వ్యవస్థను వినియోగించుకుంటూ రామగుండం పట్టణం, పరిసర గ్రామాలకు త్రాగు నీటి సరఫరా చేసే అంశంపై సాధ్యాసాధ్యాలు గురించి ప్రతిపాదనలు రెండు, మూడు రోజుల్లో సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా జి.శ్రీను, సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



ప్రజ గొంతుక ప్రతినిధి నక్కల లింగా రెడ్డి నల్లగొండ జిల్లా

నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో

పల్ రెడ్డి పిచ్చిరెడ్డి గారి భార్య పల్ రెడ్డి సుజాతమ్మ అనారోగ్యంతో మరణించటం జరిగింది. ఈరోజు వారి నివాసంలో వారి పార్థీవ దేహాన్ని సందర్శించి,పులా మాలలు వేసి, నివాళులు అర్పించినబుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

మృతి బాధాకరం అని, వారి మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.బుసిరెడ్డి పాండురంగా రెడ్డి తో పాటు

తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ యంపిపి, మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కోటిరెడ్డి గారు,కలసాని చంద్రశేఖర్ యాదవ్, అబ్దుల్ కరీం, గజ్జల శివానంద రెడ్డి, పాశం శ్రీనివాస రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు ఆర్థిక రూపాయలు అందజేత

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి/ బొమ్మలరామారం





మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి స్థానంలో నిలిచిన లక్ష్మాపూర్ గ్రామ టీంకు 5000 రూపాయలు అదేవిధంగా రెండవ స్థానంలో నిలిచిన తిమ్మాపూర్ గ్రామ టీంకు 2000 రూపాయలను కాశమైన కనకరాజు, పాశం బాల నరసింహ మరియు తదితరులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి యువతే రేపటి భవిత అని అలాంటి యువకులు చెడు ఆలవాట్ల బారిన పడకుండా ఇలాంటి మంచి నైపుణ్యం గల ఆటలు ఆడుతూ మంచిదారులలో నిలిచి మంచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు.

## ప్రతి ఇంటికి 100% తాగునీరు అందించడమే మిషన్ భగీరథ లక్ష్యం



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

ప్రతి ఇంటికి 100% తాగునీరు అందించడమే మిషన్ భగీరథ లక్ష్యం అని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఎక్కడైనా చిన్న సమస్య వచ్చి ఒకరోజు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తితే ప్రజలు ఆందోళనకు గురిఅయి అపోహాలు పడకుండా వెంటనే ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నీటి సరఫరా చేయాలని ప్రజలకు నీటి సమస్య ఉండదు. అనే భరోసా ఇవ్వాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే నీటిని సరఫరా లో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కార దిశగా ఆలోచించి పరిష్కరించాలని అధికారుల స్థాయిలో కానీ పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారులను సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. నీటి సరఫరాపై సరైన వివరాలు అందించకపోవడంతో డిపిఓ రమణమూర్తి పై తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్రంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ. గ్రామీణ అభివృద్ధి శాఖ. ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా. తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ ఈఎన్సీ సి. కృపాకర్ రెడ్డి. సి.ఈ చెన్నారెడ్డి. వనపర్తి జిల్లా ఎస్.ఈ. జగన్మోహన్.ఈ. ఈ మేఘా రెడ్డి.



# సైమా అవార్డ్స్ 2024 మహోత్సవం

ప్రజా గొంతుక హైదరాబాద్

హైదరాబాద్ నగరం నడిబొడ్డులో గల రవీంద్ర భారతి ఆడిటోరియంలో సోమవారం సైమా 2024 అవార్డుల మహోత్సవం వేడుకలు అంబరాన్నంటాయి.

సైమా రిజిస్టర్ల సొసైటి నెంబర్ (36 / 2018) క్రిస్టియన్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూటషన్ మేనేజ్మెంట్ అసోసియేషన్ లో ఉన్న సుమారు 100 స్కూళ్లలో దాదాపు 25 పాఠశాలలు ఈ సాంస్కృతిక వేడుకలలో పాల్గొని ఆటపాటలతో మంత్ర ముగ్ధులను చేస్తూ అద్భుతమైన ప్రదర్శనలు చేశారని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ సైమా కన్వీనర్ డి రాజేశ్వర్ రావు, సైమా లీగల్ అడ్వైజర్ రాజు అలెక్స్, క్రిస్టియన్ మైనారిటి ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్, సెయింట్ పీటర్స్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ చైర్ పర్సన్ విద్యా స్రవంతి,డాక్టర్ జెట్టి ఎ ఆలివర్, నటులు క్రిష్ణ తేజ, జగదీశ్వరీలు హాజరై వేడుకలను తిలకించారు.

కార్యక్రమంలో పాల్గొన్న విజేతలకు తమ చేతుల మీదుగా సైమా అవార్డులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సైమా ప్రసిడెంట్ డాక్టర్ పి జోసఫ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ఉన్న క్రైస్తవ విద్యా సంస్థలన్ని కలిసి ముఖ్యంగా బడ్జెట్ స్కూల్స్ అన్ని ఐక్యంగా ఏర్పడి పేద పిల్లలకు అనాథ పిల్లలకు బాలికలకు ఒకే కుటుంబంలో ఉన్న ముగ్గురు పిల్లలో ఒకరికి ఉచిత విద్యను అందిస్తూ మురికివాడలలో ఉన్న విద్యార్థులకు వెనుకబడిన విద్యార్థులకు విద్యానందిస్తూ చిన్నారులకు బంగారు భవిష్యత్తును ఇస్తున్నామన్నారు.



అనేక రకాలుగా పిల్లలకు పేదలకు అనాథలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో అందరి సహకారంతో సైమా ద్వారా దేశంలో నిరక్షరాస్యత నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు ఆటలపోటీలు, ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులకు హెల్త్ క్యాంప్స్ నిర్వహిస్తామన్నారు. కుల,మత, వర్గ విబేధాలు లేకుండా అందరికి సమానంగా సమాజంలో నైతిక విలువలను పెంపొందించడానికి క్రుషి చేస్తామన్నారు. ఈ సైమా కార్యక్రమానికి హాజరైన అతిరథ మహారథుల అందరికి ధన్యవాదాలు తెలుపుతూ వారి సలహాలు సూచనలు తప్పకుండా పాటిస్తామని పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో సైమా జనరల్ సెక్రటరీ డాక్టర్ జి శేఖర్, ట్రెజరర్ జి డేవిడ్, డాక్టర్ జీవన్ సూర్య, డాక్టర్ ప్రభు డిడి, వైస్ ప్రెసిడెంట్ పద్మా, పిఎ పౌల్ రాయ్, మేరి రేణుకా రెడ్డి, ఎస్ ప్రియదర్శిని, టి సునీత విద్యార్థులు, ఉపాధ్యాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అని చెప్పుకునే నాయకులారా మడిపల్లి గ్రామంలో బహిరంగ చర్చకు రండి

**-టిఆర్ఎస్ నాయకులు వేల్పుల రమేష్,ఐలయ్య,విద్యాసాగర్.**

తొర్రూరు ఏప్రిల్ 15 (ప్రజా గొంతుక )

గత పదవ తేదీన జరిగిన ఘటనలో నిజా నిజాలు తెలుసుకోకుండా నోటికి వచ్చినట్లుగా మడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం.... దొంగలే దొంగ దొంగ దొంగ అని అరిచినట్లుగా మడిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుల తీరు ఉందని.. మడిపల్లి టిఆర్ఎస్ నాయకులు వేల్పుల రమేష్ వేల్పుల ఐలయ్య,విద్యాసాగర్ లు ఎద్దేవా చేశారు.పాలకుర్తి నియోజకవర్గ%శీ% తొర్రూరు మండలం మడిపల్లి గ్రామంలో పదో తారీఖున జరిగిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ అక్బర్, దస్తగిరులపై దాడి విషయంలో సోమవారం తొర్రూరు లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మడిపల్లి గ్రామం టిఆర్ఎస్ నాయకులు వేల్పుల రమేష్,ఐలయ్య విద్యాసాగర్ లు గ్రామ ఉపసర్పంచ్,నలుగురి రామలింగంతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు మాట్లాడే తీరు ఆలోచించుకొని నిజా నిజాలు తెలుసుకొని ఒక వ్యక్తిపై ఆరోపణ చేసే విధంగా మాట్లాడాలని నిజా నిజాలు నిరూపించడానికి గ్రామంలో బహిరంగ చర్చకు వచ్చి నిరూపించాలని హెచ్చరించారు గత మా బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పనిచేసిన ఏ ఒక్క అపోజిషన్ పార్టీ కార్యకర్తలపై గాని నాయకులపై గాని ఎలాంటి బెదిరింపులకు పాల్పడలేదని ఎలాంటి కేసులు పెట్టలేదని తెలిపారు నాలుగు నెలలు కాలేదు గవర్నమెంట్ వచ్చి మీరు మీ నాయకుల అండ చూసుకొని ఊరిలో ఇష్టమొచ్చినట్టు చెలామణి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.కాంగ్రెస్ నాయకులే ప్రెస్ మీట్ ఏర్పాటు



చేసి వెన్నం సోమిరెడ్డి,వల్లంల వెంకటేశ్వర్లు ఎలా అబద్ధం చెప్పాలో కూడా తెలియని స్థితిలో తడబడి మాటలతో ప్రెస్ మీట్ లో తానే కర్రతో కొట్టానని చెప్పకనే చెప్పడం మీ అబద్ధపు బూటకపు మాటలకు అద్దం పట్టినట్లు అర్థమవుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సంపత్, సీనియర్ నాయకులు మోతె అశోక్ రెడ్డి,రావుల అనీల్ రెడ్డి, గడీల పుల్లయ్య,శ్రీనివాస్, వేల్పుల బిక్షం,బండ పుల్లయ్య,వేర్పుల వెంకన్న, మహంకాళి బాబు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై కొనుగోలు....

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**- కోతలు లేకుండా రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి**

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో యాసంగి 2023-24 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఎటువంటి కోత లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవీందర్, సంబంధిత



అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లాబర్తీ అభియాన్ - ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

బీజేపీ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ ఆదేశాల మేరకు లాబర్తీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని యశ్వంతాపురం,ఎర్రకుంట తండా గ్రామాలలో బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను కలిసి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కేంద్రంలో మరోమారు మోడీ ప్రధాని కావాలంటే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యశ్వంతపురం గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,మండల అధ్యక్షుడు మహేష్ యాదవ్,పెద్దపహాడ్-













ఎర్రకుంట తండా బూత్ అధ్యక్షులు మాలోత్ రాజు,మోహన్,రాజేష్,వర్ధన్,భాస్కర్,నరేష్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను తొలగించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలోని ముసలిమడుగు గ్రామంలోని నిరుపయోగంగా, ప్రమాదకరంగా ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను తొలగించాలని, దీనివల్ల నిరుపేద కుటుంబానికి ప్రమాదం పొంచి ఉందని, ఈ సమస్యపై అధికారులకు చెప్పిన పట్టించుకోవడంలేదని, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి దాసరి సాయన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. ముసలిమడుగు గ్రామానికి చెందిన మిడియం సత్యనారాయణ ఇంటికి 15 మీటర్ల దూరంలో ఉన్న వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉంటూ, శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ ఇంటిలోని కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ సమస్యపై ఇంటి యజమానులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి వాటర్ ట్యాంక్ ను తొలగించి ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని సాయన్న అధికారులను డిమాండ్ చేశారు.

## ఈ వి ఎం స్ట్రాంగ్ రూమ్ ను తనిఖీ చేసిన ములుగు జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 15: సోమవారం లోక్ సభ 2024 ఎన్నికలలో భాగంగా కలెక్టరేట్ లో గల ఈవీఎం గోడౌన్ ను ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రామిశ్రా లతో కలిసి తనిఖీ చేశారు.

ముందుగా గోడౌన్ సీల్ పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి ఈవీఎం, వివిప్యాట్లు భద్రపరచిన గదిని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని గోడౌన్ పరిది లోపలికి అనుమతించకూడదని అధికారులకు సెక్యూరిటీ, సిబ్బందికి సూచించారు. స్ట్రాంగ్ రూంలో నిరంతరం విద్యుత్ సరఫరా ఉండాలని, అధికారులు సీసీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

అనంతరము డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసే ఈ వి ఎం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం స్థలం ను పరిశీలించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి , ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, డి.ఎస్.పి రవీందర్, ఎమ్మార్వోలు విజయభాస్కర్, రవీందర్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

## డిండి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించిన తల్లోజు ఆచారి



ప్రజా గొంతుక ప్రతినిధి డిండి

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా డిండి మండల కేంద్రంలో నిర్వహించిన బిజెపి ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై ప్రచారాన్ని ప్రారంభించటం జరిగింది బూతు స్థాయిలో పార్టీని పటిష్టం చేసి ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్, ఇసి బార్ ఛార్సౌ పార్ అనే నినాదాన్ని ప్రజల వద్దకు తీసుకుపోయి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి 400 సీట్లు గెలిచే విధంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించి నల్లగొండ గడ్డపై కమలం జండా ఎగురవేయాలని అందుకోసం బూత్ స్థాయి నుండి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కోరారు.దేశం కోసం మోడీ మోడీ కోసం మనం అనే నినాదంతో పని చేసి రాష్ట్రము లో అన్ని పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవాలని అదేవిదంగా 2047 సంవత్సరం వరకు మన దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉండే విదంగా మన అందరం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి , బిజెపి కన్వీనర్ ఏటి కృష్ణ , డిండి ఎంపీటీసీ రాధిక ఓ బి సి మండల అధ్యక్షులు దండేత్కర్ బిజెపి పట్టణ అధ్యక్షులు గాయాల రాఘవేంద్ర, బూత్ అధ్యక్షులు సాయి గౌడ్, అమృత్, సురేష్,వావిల్లా రేణు, సందీప్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశలు ఆవిరి!

కుందారంలో సాగునీరు లేక ఎండిపోయిన వరిచేనులో
మేస్తున్న గొర్రెలు
పొట్ట దశలో ఎండిపోతున్న పంటపొలాలు
ఎన్ని బోర్లు వేసినా కానరాని నీటి జాడలు
దిక్కుతోచని స్థితిలో అన్నదాతలుఅప్పులభారంతో సతమతం



కుందారంలో సాగునీరు లేక ఎండిపోయిన వరిచేనులో మేస్తున్న గొర్రెలు
పొట్ట దశలో ఎండిపోతున్న పంటపొలాలు
ఎన్ని బోర్లు వేసినా కానరాని నీటి జాడలు
దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు అప్పులభారంతో సతమతం

సర్కారు సాయం కోసం ఎదురుచూపులు

పొట్ట దశలో ఉన్న రెండెకరాల వరి ఎండి పోతుంటే చూడలేక దొరికిన చోటల్లా అప్పు చేసి మూడు బోర్లు వేయించా. ఎందులోనూ చుక్క నీరు రాలేదు. రూ. 1.20 లక్షల ఖర్చయింది. పెట్టుబడికి మరో రూ.60 వేలు అయింది. ఏం చేయాలో అర్థం కావట్లేదు.

– ఓ రైతు ఆవేదన

లింగాలఘణపురం, ఏప్రిల్14: ఇన్నాళ్లుగా వికసించిన పైర్ల పచ్చదనం.. ఈ ఏడాది నీళ్ల కరువుతో పటాపంచలై అన్నదాతను అప్పులపాల్జేస్తోంది. తాతల కాలం నుంచి నమ్ముకున్న వ్యవసాయం ఇప్పుడుప్పుడే గాడినపడుతుందనుకున్న ఆనందం.. అంతలోనే తిరగబడి పాడు జ్ఞాపకాలను గుర్తు చేస్తోంది. పదిహేనేళ్ల క్రితం మసకబారిన కరువు మళ్లీ దర్శనమిస్తూ అన్నదాతను ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ పథకాలు అన్నదాతకు అండగా నిలుస్తున్నప్పటికీ వెన్నుచూపుతున్న ప్రకృతి మాత్రం సాగుబడిని సాగిలపడేలా చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా సాగు చేసిన పంటపొలాలు సరిగ్గా చేతికందే స్థాయిలోనే చేజారిపోతున్న తీరు అన్నదాతకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తోంది.

## కానరాని నీటి జాడలు..

జిల్లాలో ప్రధానంగా చీటకోడూరు, నవాబుపేట, మల్లన్నగండి, బొమ్మకూరు, కన్నెబోయినగూడెం, వెల్దండ, అశ్వరావుపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్లు ఉండగా ఒక్క చీటకోడూరు రిజర్వాయర్ మాత్రం తాగునీటి సరఫరా కోసం ఉద్దేశించినది. మిగతా రిజర్వాయర్లన్నీ సాగునీటి కోసం ఏర్పాటు చేసినవే. అయితే ఏటా సాగునీటి రిజర్వాయర్లను నింపి కాలువల ద్వారా పంట పొలాలకు వదిలేసే అధికారులు ఈ ఏడాది కేవలం రిజర్వాయర్లకు మాత్రమే పరిమితం చేయడంతో పంటపొలాలకు నీళ్ల కరువు ఏర్పడింది. నవాబుపేట రిజర్వాయర్ విషయానికి వస్తే నీళ్లు లేక రిజర్వాయర్ పూర్తిగా అడుగంటే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆయకట్టు పరిధి చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. దీంతో కోటి ఆశలతో సాగు చేసిన పంటపొలాలన్నీ మొదట్లో సాగునీటితో కళకళలాడినా ఎండలు తీవ్రమయ్యేనాటికి ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు రైతులు దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి బోరు బావులు తవ్వినా నిష్ప్రయోజనంగా మారిపోతోంది.

## పదేళ్ల కాపాయం కరువు పాలు..

లింగాలఘణపురం మండలం కుందారం గ్రామానికి చెందిన చిర్ర యాదయ్య అనే రైతు తనకున్న రెండు ఎకరాల్లో ఏటా వరిపంటను సాగు చేస్తున్నాడు. పెట్టుబడి ఖర్చులు పోగా కాస్తో కూస్తో.. ఎకరాకు రూ. 10వేల లెక్కన మిగులుబాటు చేసుకుని ఉన్నదాంట్లో కాపాయం చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేవాడు. ఈఏడాది రెండెకరాల పంట సాగుకు సుమారుగా రూ. 60వేల పెట్టుబడి పెట్టి పంటలను కంటికి రెప్పలా కాపాడుకునే ప్రయత్నం చేశాడు. అయితే చివరి దశలో తనకున్న బోరుబావి అడుగంటిపోయింది. దీంతో పొరుగు రైతుల సూచనతో వెంటనే 250 ఫీట్ల లోతు బోరుబావిని తవ్వించినా చుక్కనీరు రాలేదు.. మళ్లీ మొండి ధైర్యం చేసి కాస్త దూరంగా మరో 230 ఫీట్ల బోరు బావిని తవ్వించినా ఫలితం శూన్యం. చివరిగా దింపుడు కల్లం ఆశలతో మూడో బోరు 230 ఫీట్ల లోతుగా తవ్వించినా కూడా రాతి పొడి తప్ప చుక్కనీటి జాడలేకపోవడంతో ఆశలు చాలించుకున్నాడు. మూడు బోరుబావులు తవ్వించగా మొత్తం రూ. 1.20 లక్షల ఖర్చు నెత్తిన అప్పుల కుప్పగా మిగిలిందని ఆవేదన చెందుతున్నాడు. చివరిగా చేసేదేమిలేక రెండెకరాల పంటపొలంలో పశువులను మేపుతున్నాడు. ఇది ఒక్క యాదయ్య అనుభవం మాత్రమే కాదు.. ఊరూరా ఇలాంటి యాదయ్యలు ఎంతోమంది ఉన్నారు.

## ఆశలన్నీ ఆవిరైపోయాయి :

చిర్ర యాదయ్య, రైతు, కుందారం

కోటి ఆశలతో రూ. 60వేల పెట్టుబడి పెట్టి రెండెకరాల పొలంలో వరిసాగు చేశాను. పంట చేతికి అందుతుందని ఆశపడుతున్న లోపే బోరుబావులు పూర్తిగా వట్టిపోయి సాగునీటికి తీవ్రమైన సమస్య ఏర్పడింది. ఏం చేయా లో తోయక రూ. 1.20 లక్షలు అప్పు లు తెచ్చి వరుసగా మూడు బోర్లు వేస్తే చుక్క నీరు రాకపోగా దుమ్ములేచింది. ఇలాంటి పరిస్థితులు వస్తాయని కలలో కూడా ఊహించలేదు. గత పదేళ్లుగా పెట్టుబడి ఖర్చులు పోను ఏటేటా రూ. 10వేలు మిగులు కనిపిస్తే ఈ సారి పదేళ్ల కాపాయం వడ్డీతో సహా కరువు పాలైపోయింది. ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి. లేదంటే మా బతుకులు ఆగమే.

# ఇప్పటికే 2.69 లక్షల టన్నుల ధాన్యం కొన్నాం




**మార్చి 23నే కొనుగోళ్లు ప్రారంభించాం**
**చివరి గింజ వరకూ కొంటాం**
**రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దు**
**బీజేపీ, బీఆర్ఎస్‌లవి తప్పుడు ఆరోపణలు**
**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హైదరాబాద్, ఏప్రిల్ 15: ధాన్యం కొనుగోళ్లపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 23 నుంచే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 2,69,699 మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోళ్లు జరిగాయని వెల్లడించారు. మారుమూల గ్రామాన్ని కూడా వదలిపెట్టకుండా చివరి గింజవరకూ మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి, ఎమ్మెల్యే మందుల సామ్యేలుతో కలిసి ఉత్తమ్ మాట్లాడారు. ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో ప్రభుత్వం సమర్థంగా ముందుకు వెళ తోందని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లు ఈ ఏడాది జరిగినంత సమర్థంగా గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. గత ఏడాది (2022-23) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ 9న ప్రారంభిస్తే.. ఈ ఏడాది తాము మార్చి 23నే ప్రారంభించినట్లు తెలిపారు. నిరుడు మొత్తం 7031 కేంద్రాలను ఏర్పాటు చేస్తే.. ఈసారి తాము 7149 ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 6919 కేంద్రాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. సిద్దిపేటలో గత ఏడాది ఈ సమయానికి ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభం కాలేదని, ప్రస్తుతం 418 కేంద్రాల్లో ధాన్యం కొంటున్నారని మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ఇప్పటికే అందుబాటులో ఉంచామన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రాష్ట్రంలోని రైతులు ఒక్క ధాన్యపు గింజను కూడా మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవద్దని సూచించారు. "నిల్వ ఉన్న యాసంగి ధాన్యాన్ని గత ప్రభుత్వం ఎక్కువగా కొనుగోలు చేసింది. ఆ తర్వాత ధాన్యం పాడవుతుందని చెప్పి అమ్మకానికి పెడితే క్వింటాలుకు రూ.1702 ధర వచ్చింది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కమిటీ వేసి అదే ధాన్యాన్ని అమ్మితే క్వింటాలుకు రూ.2022 చొప్పున వచ్చింది. ధాన్యం వేలం ద్వారా రూ.1110.05 కోట్లు అదనంగా వచ్చాయి" అని ఉత్తమ్ వెల్లడించారు. గత ప్రభుత్వంలో సన్నబియ్యానికి, దొడ్డు బియ్యానికి తేడా లేకుండా వేలంలో అమ్మేశారని ఆరోపించారు. పౌరసరఫరాల శాఖను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా నడిపిందన్నారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం రీసైకిలింగ్ మాఫియా తయారైందని చెప్పారు. జూన్ 9న ప్రధానిగా రాహుల్ ప్రమాణం లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272 సీట్ల కంటే ఎక్కువగా గెలుచుకుంటుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 9న ప్రధానమంత్రిగా రాహుల్‌గాంధీ ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి కచ్చితంగా గెలుస్తుందని చెప్పారు. దేశ చరిత్రలో 70 రోజుల్లోనే 5 గ్యారెంటీలు అమలు చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. వంద హామీలు ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ.. పదేళ్లు అధికారంలో ఉండి కూడా వాటిని అమలు చేయలేదని ఆరోపించారు.

# నగాల్‌కు కెరీర్ బెస్ట్ ర్యాంక్

## టాప్ ర్యాంక్‌ను కోల్పోయిన బోపన్న జోడీ





**న్యూఢిల్లీ:** ప్రపంచ టెన్నిస్‌లో సంచలనాలు సృష్టిస్తున్న భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ మరో ఘనత సాధించాడు. ఈ ఏడాది అద్భుత ప్రదర్శనలు చేస్తున్న నగాల్ కెరీర్ అత్యుత్తమ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. సోమవారం అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య విడుదల చేసిన తాజా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో సుమిత్ నగాల్ పురుషుల సింగిల్స్ విభాగంలో 80వ ర్యాంక్ సాధించాడు. 26 ఏళ్ల సుమిత్ ఇటీవల జరిగిన మోంటెకార్లో మాస్టర్స్ టెన్నిస్ టోర్నీలో నాగల్ రెండో రౌండ్‌లో ప్రవేశించి కొత్త చరిత్ర సృష్టించాడు. 93వ ర్యాంకర్‌గా బరిలోకి దిగిన నగాల్ క్వాలిఫయింగ్ పోటీల్లో తన కంటే మెరుగైన ర్యాంకుల్లో ఉన్న ఇటలీ స్టార్ ఫ్లావియో కొబొలీ, అర్జెంటీనాకు చెందిన ఫకుండో డియజ్ అకొస్టాలను చిత్తు చేసి మెయిన్ డ్రాకు అర్హత సాధించాడు. దాంతో పాటు 42 ఏళ్ల తర్వాత మోంటె కార్లో మాస్టర్స్ మెయిన్ డ్రాకు అర్హత సాధించిన తొలి భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఓవరాల్‌గా ఈ ఘనత సాధించిన మూడో భారత ఆటగాడిగా నిలిచాడు. నగాల్ కంటే ముందు విజయ్ అమ్రిత్‌రాజ్ (1977), రమేష్ క్రిష్ణన్ (1982) ఈ టోర్నీ తొలి రౌండ్‌కు చేరారు. ఇక తర్వాత జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో సుమిత్ నగాల్ ప్రపంచ 38వ ర్యాంకర్ ఇటలీకు చెందిన మట్టెయో అర్నాల్డీపై సంచలనం విజయంతో మరోసారి సత్తా చాటుకున్నాడు. ఈ టోర్నీలో రెండో రౌండ్‌లో అడుగుపెట్టిన తొలి భారత ప్లేయర్‌గా కొత్త ఘనత సాధించాడు. అనంతరం రెండో రౌండ్‌లో ప్రపంచ 7వ ర్యాంకర్, గతేడాది రన్నరప్ హోల్గర్ రూనే చేతిలో (3-6, 6-3, 2-6 తేడాతో) పోరాడి ఓడాడు. దాంతో తాజా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 13 స్థానాలు ఎగబాకి కెరీర్ బెస్ట్ ర్యాంక్ 80లో నిలిచాడు. భారత్ తరఫున అత్యుత్తమ ర్యాంక్ సాధించిన 7వ టెన్నిస్ ప్లేయర్‌గా నగాల్ నిలిచాడు. అలాగే బోపన్న (భారత్)-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ తాజా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో తమ అగ్ర స్థానాన్ని కోల్పోయి రెండో స్థానానికి పడిపోయింది.

### పాయింట్ల పట్టిక

| జట్టు | మ్యాచ్‌లు | గెలుపు | ఓటమి | పాయింట్లు | రన్‌రేట్ |
|---|---|---|---|---|---|
| రాజస్తాన్ | 6 | 5 | 1 | 10 | 0.767 |
| కోల్ కతా | 5 | 4 | 1 | 8 | 1.688 |
| చెన్నై | 6 | 4 | 2 | 8 | 0.726 |
| హైదరాబాద్ | 6 | 4 | 2 | 8 | 0.508 |
| లక్నో | 6 | 3 | 3 | 6 | 0.038 |
| గుజరాత్ | 6 | 3 | 3 | 6 | -0.637 |
| పంజాబ్ | 6 | 2 | 4 | 4 | -0.218 |
| ముంబై | 6 | 2 | 4 | 4 | -0.234 |
| ఢిల్లీ | 6 | 2 | 4 | 4 | -0.975 |
| బెంగళూరు | 7 | 1 | 6 | 2 | -1.185 |



# సన్‌రైజర్స్ విధ్వంసం

- ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోర్
- 287 పరుగులతో హైదరాబాద్ కొత్త చరిత్ర
- తన రికార్డు తానే బద్దలు కొట్టిన ఎస్ఆర్‌హెచ్
- శతక్కొట్టిన ట్రావిస్ హెడ్ ● క్లాసెన్, అబ్దుల్‌సమద్ మాస్ కొట్టుడు ● 25 పరుగులతో ఆర్‌సీబీపై గెలుపు



**బెంగళూరు:** ఐపీఎల్ 17వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి సంచలనం సృష్టించింది. సోమవారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 25 పరుగులతో విజయం సాధించింది. సన్‌రైజర్స్‌కు ఇది నాలుగో విజయం కాగా.. ఆర్సీబీకి ఇది ఆరో ఓటమి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్‌హెచ్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసింది. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోరు నమోదు చేసి సంచలనం సృష్టించింది. ట్రావిస్ హెడ్ (108) శతకంతో విధ్వంసం సృష్టించాడు. అనంతరం భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆతిథ్య బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 262 పరుగులు చేసి ఓటమిపాలైంది. మొదట్లో ఓపెనర్లు ఫాఫ్ డుప్లెసీస్ (62; 28 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సలు), విరాట్ కోహ్లీ (42; 20 బంతుల్లో 6 ఫోర్లు 2 సిక్సలు) రాణించినా మిగతా బ్యాటర్లు తేలిపోయారు. చివర్లో దినేష్ కార్తీక్ (83; 35 బంతుల్లో 5 ఫోర్లు, 7 సిక్సలు) అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగినా ఫలితం లేకుండా పోయింది. ఎస్ ఆర్ హెచ్ బౌలర్లలో కెప్టెన్ కమిన్స్ 3 వికెట్లు పడగొట్టగా.. మార్కండే 2 వికెట్లు తీశాడు. నటరాజన్‌కు ఒక వికెట్ దక్కింది.

### ట్రావిస్ వీరాబాదుడు

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ అదిరే ఆరంభాన్ని అందించారు. మొదటి నుంచే ఆకాశమే హద్దు గా చెలరేగి పోయిన వీరు బౌండరీల వర్షం కురిపించారు. ఓవైపు అభిషేక్ ఆచితూచి ఆడుతుంటే.. మరోవైపు హెడ్ మాత్రం విరోచిత బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఫోర్లు, సిక్సర్లతో మరోసారి ప్రత్యర్థి బౌలర్లను హడలెత్తించా డు. క్రికెట్ ప్రేమికులకు అసలైన ఐపీఎల్ మజా అందిస్తూ మైదానం నలుమూలల్లో పరుగుల వరద పారించాడు. బెంగళూ రు బౌలర్లను చీల్చి చెండాడిన హెడ్ కేవలం 20 బంతుల్లోనే 3 ఫోర్లు, 5 భారీ సిక్సర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ 7.1 ఓవర్లలోనే వంద పరుగుల మార్కును అందు కుంది. అనంతరం టీమ్ స్కోరు 108 వద్ద అభిషేక్ శర్మ (34; 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలు) తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ దశ లో మరో విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్‌తో కలిసి ట్రావిస్ సన్‌రై జర్స్ ఇన్నింగ్స్‌ను ముందుకు సాగించాడు. ఇద్దరూ కూడా బ్యాట్ ఝుళిపించడంతో ఎస్ఆర్‌హెచ్ స్కోరుబోర్డుపై పరుగులు సునా మీల వచ్చి చేరాయి. ప్రతి బంతిని బౌండరీలైన్ దాటించడమే తన లక్ష్యంగా పెట్టుకున్న హెడ్ ధనాధన్ బ్యాటింగ్‌తో చెలరేగిపో యాడు. ఈ క్రమంలోనే ఇతను 39 బంతుల్లోనే రికార్డు శతకం బాదేశాడు. అయితే మరో భారీ షాట్‌కు ప్రయత్నించిన ట్రావిస్ హెడ్ (102; 41 బంతుల్లో 9 ఫోర్లు, 8 సిక్సలు) ఆఖర్లో ఫెర్గ్యూసన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు.

### క్లాసెన్, సమద్ దూకుడు

ఈ దశలో వచ్చిన మార్క్ రమ్‌తో కలిసి క్లాసెన్ ఎస్ఆర్‌హెచ్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. భారీ షాట్లతో పరుగుల ప్రవహాన్ని కొనసాగించడంతో ఆరేంజ్ ఆర్మీ మరోసారి భారీ స్కోరువైపు అడుగులు వేసింది. ఈ క్రమంలోనే హెన్రిచ్ 23 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. మార్క్‌రమ్‌తో మూడో వికెట్‌కు కేవలం 19 బంతుల్లోనే హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని పూర్తి చేసుకున్నాడు. మరోవైపు హైదరాబాద్ 15 ఓవర్లలో 200 పరుగుల మైలురాయిని పూర్తి చేసింది. అనంతరం ప్రమాదకరమైన క్లాసెన్ (67; 31 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్సర్ల)ను ఫెర్గ్యూసన్ పెవిలియన్‌కి పంపాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన అబ్దుల్ సమద్ కూడా ఫోర్లు, సిక్సర్లతో హోరెత్తించాడు. దాంతో సన్‌రైజర్స్ ఇంకో సారి తమ పాత రికార్డు (277)ను తామే చెరిపేసి ఐపీఎల్ కొత్త చరిత్ర లిఖించుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో ఎస్ఆర్‌హెచ్ 287/3 స్కోరు నమోదు చేసింది. అబ్దుల్ సమద్ 10 బంతుల్లోనే 4 ఫోర్లు, 3 సిక్సర్ల తో 37 పరుగులు చేసి అజేయంగా నిలవగా.. మార్క్‌రమ్ కూడా 17 బంతుల్లో 32 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. బెంగళూరు బౌలర్లలో ఫెర్గ్యూసన్‌కి 2 వికెట్లు, టాప్లీకి ఒక వికెట్ దక్కింది.

### స్కోరుబోర్డు

**సన్‌రైజర్స్ హైదరాబాద్:** అభిషేక్ శర్మ (సి) ఫెర్గ్యూసన్ (బి) టాప్లీ 34, ట్రావిస్ హెడ్ (సి) డుప్లెసీస్ (బి) ఫెర్గ్యూసన్ 102, హెన్రిచ్ క్లాసెన్ (సి) వైశాక్ (బి) ఫెర్గ్యూసన్ 67, ఎయిడెన్ మార్క్‌రమ్ (నాటౌట్) 32, అబ్దుల్ సమద్ (నాటౌట్) 37, ఎక్స్‌ట్రాలు: 15; మొత్తం 20 ఓవర్లలో 287/3. బౌలింగ్: విల్ జాక్స్ 3-0-32-0, రీస్ టాప్లీ 4-0-68-1, యష్ దయాల్ 4-0-51-0, లూకీ ఫెర్గ్యూసన్ 4-0-52-2, విజయ్‌కుమార్ వైశాక్ 4-0-64-0, మహిపాల్ లెమ్రోర్ 1-0-18-0. **బెంగళూరు:** విరాట్ కోహ్లీ (బి) మార్కండే 42, ఫాఫ్ డుప్లెసీస్ (సి) క్లాసెన్ (బి) కమిన్స్ 62, విల్ జాక్ (రనౌట్) 7, రజత్ పటీదార్ (సి) నితీష్ కుమార్ (బి) మార్కండే 9, సౌరవ్ చౌహాన్ (ఎల్బీడబ్ల్యూ) కమిన్స్ 0, దినేష్ కార్తీక్ (సి) క్లాసెన్ (బి) నజరాజన్ 83, మహిపాల్ (బి) కమిన్స్ 19, రావత్ (నాటౌట్) 25, విజయ్‌కుమార్ (నాటౌట్) 1, ఎక్స్‌ట్రాలు: 14; మొత్తం 20 ఓవర్లలో 262/7. బౌలింగ్: అభిషేక్ శర్మ 1-0-10-0, భువనేశ్వర్ కుమార్ 4-0-60-0, షాబాజ్ అహ్మద్ 1-0-18-0, నటరాజన్ 4-0-47-1, పాట్ కమిన్స్ 4-0-43-3, మయాంక్ మార్కండే 4-0-46-2, ఉనద్కాట్ 2-0-37-0.

### సన్‌రైజర్ కొత్త చరిత్ర

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ మళ్లీ కొత్త చరిత్ర లిఖించుకుంది. సోమవారం ఆర్‌సీబీతో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 287/3 పరుగులు చేసింది. దాంతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోరు సాధించిన తొలి జట్టుగా ఎస్ఆర్‌హెచ్ రికార్డుల్లోకి ఎక్కింది. ఇంతకు ముందు ఇదే సీజన్‌లో ముంబైపై సాధించిన 277/3 పరుగుల రికార్డును తానే బ్రేక్ చేసుకుంది. 272/7తో కోల్‌కతా మూడో స్థానంలో ఉంది. ఇక ఓవరాల్‌గా అంతర్జా తీయ టీ20ల్లో నేపాల్ జట్టు (314/7)తో మొదటిస్థానంలో ఉంది. ఇప్పుడు సన్‌రైజర్స్ రెండోస్థానానికి దూసుకొచ్చింది.

### నాలుగో ఫాస్టెస్ట్ సెంచరీ

సన్‌రైజర్స్ విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఐపీఎల్‌లో నాలుగో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. ఆర్‌సీబీతో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిన హెడ్ కేవలం 39 బంతుల్లోనే శతకం బాదేశాడు. ఈ జాబితాలో విండీస్ దిగ్గజం క్రిస్ గేల్ (30 బంతులు) తొలి స్థానంలో ఉన్నాడు. యూసుఫ్ పఠాన్ (37 బంతులు), రెండో స్థానం.. డేవిడ్ మిల్లర్ (38 బంతులు) మూడో స్థానంలో ఉన్నాడు.

# బంగ్లా పర్యటనకు భారత్ జట్టు ఎంపిక

- 16మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించిన బీసీసీఐ
- ఏప్రిల్ 28నుంచి మహిళల టీ20 సిరీస్



**ముంబై:** భారత మహిళా జట్టు బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమైంది. భారత్- బంగ్లాదేశ్ మహిళా జట్ల మధ్య ఏప్రిల్ 28 నుంచి మే 9 వరకు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. అయితే ఈ సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సోమవారం 16 మందితో కూడిన జట్టును ప్రకటించింది. టీమిండియాకు హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యం వహిస్తుండగా.. స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. స్టార్ ప్లేయర్ జెమీమా రొడ్రిగ్స్ గాయంతో ఈ పర్యటనకు దూరమైందని బీసీసీఐ పేర్కొంది. ప్రస్తుతం ఆమె ఎన్‌సీఏ వైద్యులపర్యవేక్షనలో కోలుకుంటోంది. ఇక ఈ టూర్ కోసం ఇద్దరూ వికెట్ కీపర్లు రిచాఘోష్, యస్తికా భాటియలను భారత బృంధంలో చోటు కల్పించారు. మ్యాచ్‌లన్ని బంగ్లాదేశ్‌లోని సిల్‌హెట్ ఎస్ఐసీఎస్ స్టేడియంలో జరుగుతాయి.

**బంగ్లా పర్యటనకు ఎంపికైన భారత బృంధం:** హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షెఫాలీ వర్మ, డాయలన్ హేమలత, సంజన సంజీవన్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), యస్తికా భాటియ (వికెట్ కీపర్), రాధ యాదవ్, దీప్తి శర్మ, పూజా వస్త్రాకర్, అమంజోత్ కౌర్, శ్రేయంకా పాటిల్, సైకా ఇషాక్, ఆష శోభన, రేణుక సింగ్ ఠాకూర్, టిటాస్ సాధు.




# హారర్ కామెడీ

హారర్ కామెడీ సిరీస్ 'అరణ్మనై' నుంచి నాలుగవ చిత్రం 'అరణ్మనై 4', తెలుగులో 'బాక్' పేరుతో వస్తోంది. సుందర్ సి హీరోగా నటిస్తు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తమన్నా, రాశి ఖన్నా ఫస్ట్ లుక్ పోస్టర్లను విడుదల చేయడం ద్వారా చిత్ర ప్రచారాన్ని ప్రారంభించారు. తాజాగా "పంచుకో..." అనే ప్రోమో పాటతో వచ్చారు. దీనికి సంగీతం హిప్హాప్ తమిళా అందించారు. సాహితీ వ్యంగ్య సాహి త్యాన్ని అందిస్తే, రాఘవి హస్కీ ఆలపించారు. తమన్నా, రాశీఖన్నాల గ్లామర్ ఈ పాటను మరింత అందం తెచ్చింది. ట్రెండీ అవుట్ ఫిట్స్ ధరించి, హీరోయిన్లు ఇద్దరు అదరగొట్టారు.

ఖుష్బు సుందర్, అరుణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, శ్రీనివాసులు, ఢిల్లీ గణేష్, కోవై సరళ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ 26న 'బాక్' ని విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

# ఘనంగా తెప్పసముద్రం ప్రీ రిలీజ్ వేడుక



'బిగ్ బాస్' ఫేం అర్జున్ అంబటి హీరోగా, కిశోరి దాత్రక్ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'తెప్ప సముద్రం'. రవిశంకర్, చైతన్య రావు ఇతర ప్రధాన పాత్రధారులు. సతీష్ రాపోలు దర్శకుడు. నీరుకంటి మంజులా రాఘవేందర్ గౌడ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకుని ఏప్రిల్ 19న ప్రేక్షకుల ముందు రాబోతోంది. తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్ విడుదలతో పాటు ప్రీరిలీజ్ వేడుక నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్‌తో పాటు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచార్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంగీత దర్శకుడు పీఆర్ మాట్లాడుతూ తెప్ప సముద్రం చిన్న చిత్రమని చెప్పలేం. ఇదొక మంచి చిత్రం. అని అన్నారు. గీత రచయిత పూర్ణాచారి మాట్లాడుతూ ఒక నీటి చుక్క లాంటి ఆలోచన ఈరోజు ఒక సముద్రంగా మారిందన డానికి ఇదొక ఉదాహరణ. సినిమా అంటే కేవలం కళ కాదు. ఇది ఎంతోమందికి జీవనోపాధి. అని అన్నారు. చిత్ర నిర్మాత రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఒక సినిమా రెడీ అవ్వాలంటే ఎంతోమంది కష్టపడాలి. నేను చిన్నప్పటి నుంచి చిరంజీవి గారికి అభిమానిని. అలాంటి వాళ్ల స్ఫూర్తితోనే పరిశ్రమకు వచ్చాను. అని చెప్పారు. దర్శకుడుసతీష్ మాట్లాడుతూ..ఫస్ట్ నేను స్టోరీ చెప్పినప్పుడు చైతన్య గారు నన్ను నిర్మాతకు పరిచయం చేశారు. ఒక నెల రోజుల్లో తెప్పసముద్రంలో చిన్నపిల్లల మీద జరిగే అఘాయిత్యాలే కాకుండా కొన్ని స్పెషల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ సాయిబాబు, డీఓపీ శేఖర్, కొరియోగ్రాఫర్ రామ్ మాస్టర్, ఫైట్ మాస్టర్ శంకర్, నటుడు యోగి, చైతన్య, హీరోయిన్ కిషోరి, నిర్మాత మహేంద్రనాథ్, హీరో అర్జున్ అంబటి తదితరులు చిత్ర విజయాన్ని కాంక్షిస్తూ మాట్లాడారు.

# వేసవిలో వస్తున్న కాప్

నటుడు రవిశంకర్ ప్రధాన పాత్రలో నిఖిల్, రాజశేఖర్, తేజ హీరోలుగా నటిస్తున్న చిత్రం 'కాప్'. మాధవన్ సురేష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బి.సోమసుందరం దర్శకుడు. పొలిటికల్ సెటైర్స్‌తో పాటు, వినోదాత్మక చిత్రంగా రూపొందుతున్న ఈ చిత్రంలో సందేశం కూడా ఉంది. కాప్ సినిమా ట్రైలర్‌ను తిరుపతిలోని ఓ కాలేజ్‌లో జరిగింది. దర్శకుడు మాట్లాడుతూ శత్రుపురం, మన్యం రాజు తర్వాత నేను దర్శకత్వం వహిస్తున్న మూడవచిత్రమిది. టీమ్ అందరి సహకారంతో సినిమా పూర్తిచేశాం. వేసవిలో సినిమా విడుదల చేస్తాం అన్నారు. సమర్పకులు రాధా సురేష్ మాట్లాడుతూ ఔట్ పుట్ చాలా బాగా వచ్చింది. ఈ సినిమా సక్సెస్‌తో దర్శకుడు హ్యాట్రిక్ సాధిస్తారు. అని చెప్పారు.



నిర్మాత మాధవన్‌సురేష్ మాట్లాడుతూ దర్శకుడు బాగా ప్లాన్ చేసి ముప్పై రోజుల్లో పూర్తిచేశారు. ట్రైలర్ బాగా వచ్చింది అన్నారు. ఈ చిత్రంలో నటించిన హీరోలు తమ పాత్రల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు హరీష్ రాయ్, క్రేన్ మనోహర్, జయచంద్ర, సంగీత దర్శకుడు మిలన్ జోషి, కో ప్రొడ్యూసర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# భారతీయుడి రాక



కమల్ హాసన్, దర్శకుడు శంకర్ కాంబినేషన్ చిత్రం 'భారతీయుడు' (ఇండియన్) సినిమా. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ కలిసి 'భారతీయుడు 2' తెరకెక్కుతోంది. భారతీయుడు చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'భారతీయుడు 2' భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సేనాపతిగా మరోసారి కమల్ హాసన్ బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయబోతున్నారంటూ అభిమానులు, సినీ ప్రేమికులు, ట్రేడ్ వర్గాలు సహా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

'భారతీయుడు 2' సినిమాపై ముందు నుంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే చిత్రీకరణను పూర్తి చేసిన శంకర్ ఇప్పుడు నిర్మాణానంతర కార్యక్రమాలపై దృష్టి సారించారు. మే నెలాఖరున ట్రైలర్ విడుదలకు, జూన్‌లో సినిమా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. కమల్ హాసన్ టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్.జె.సూర్య, బాబీ సింహ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రవివర్మన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ చిత్రానికి అనిరుద్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ జూన్‌లో 'ఇండియన్ 2' చిత్రాన్ని తమిళంలో, 'భారతీయుడు 2' పేరుతో తెలుగు, హిందుస్థానీ పేరుతో హిందీలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.



# తేజ సజ్జా కొత్త కబురు

'హనుమాన్' ఫేమ్ తేజ సజ్జ నటిస్తున్న తాజా చిత్రాన్ని కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. టీజీ.విశ్వప్రసాద్ నిర్మాత. పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తున్న చిత్రమిది. తాజాగా తేజ సజ్జ బ్లాక్ ఫోజ్ పోస్టర్ విడుదల చేశారు. తన దుస్తులువుంటల్లో అంటుకోవడం పోస్టరులో గమనించవచ్చు. ఈ సినిమా టైటిల్‌ను 18వ తేదీన ప్రకటిస్తామని చిత్ర బృందం తెలిపింది. సినిమాకు సంబంధించిన ఇతర వివరాలను కూడా అదే రోజున వెల్లడిస్తారు. ఈ చిత్రానికి సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కృతి ప్రసాద్, రచన మమిబాబు కరణం.



# ఆ ఒక్కటి అడక్కు వచ్చేది ఎప్పుడంటే

కామెడీ చిత్రాల హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు అల్లరి నరేష్. మధ్యలో వైవిధ్యం పేరుతో ఇతర చిత్రాలు చేసినా ఇప్పుడు మళ్లీ తన పంథాలో అంటే కామెడీ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా అల్లరి నరేష్ నటిస్తున్న వినోదాత్మక చిత్రం 'ఆ ఒక్కటి అడక్కు'. రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. మల్లి అంకం దర్శకుడు. ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది.

ఈ సినిమావిడుదల తేదీని ప్రకటించారు. వేసవిసెలవుల్లో వినోదం అందించేందుకు మే మూడవ తేదీన ఆ ఆక్కటి విడుదల కానుంది. కొంత విరామం తర్వాత అల్లరి నరేష్‌నటిస్తున్నపూర్తి వినోదాత్మక చిత్రమిది. ఈ చిత్రానికి సినిమా టోగ్రాఫర్ సూర్య,సంగీతం గోపీ సుందర్ అందిస్తున్నారు.

# రాజకీయ వ్యంగ్య చిత్రం లక్ష్మీకటాక్షం



పొలిటికల్ సటైరికల్ కామెడీ చిత్రం 'లక్ష్మీకటాక్షం' ఈ సినిమా నుండి డైలాగ్ పోస్టర్ ని విడుదల చేశారు. రాజకీయనాయకులు ఒక ఓటు కి ఇంత డబ్బులు అని నిర్ణయిస్తారు, కాని ఈ డైలాగ్ పోస్టర్ లో ఓటరే తన రేటును తాను నిర్ణయించుకుంటాడు.

**'లక్ష్మీకటాక్షం :** ఫర్ ఓట్'కు రచన, దర్శకత్వం సూర్య. యు. శ్రీనివాసుల రెడ్డి నిర్మించగా. అభిషేక్ రుఫుస్ సంగీతం అందించారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలకి చాలా సరిపోయే విధంగా ఉంది ఈ డైలాగ్ పోస్టర్.

సీనియర్ నటులు సాయి కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తుండగా, వినయ్, అరుణ్, దీప్తి వర్మ ప్రధాన పాత్రధారులు. ఈ కథ నేపథ్యం మొత్తం తాడిపత్రి. త్వరలోనే సరదాగా ఉండే టీజర్ ట్రైలర్ తో ప్రేక్షకుల ముందుకు వస్తాం అని వెల్లడించారు

ఈ చిత్రంలో వినయ్, అరుణ్, దీప్తి వర్మ, చరిస్మా శ్రీకర్, హరి ప్రసాద్, సాయి కిరణ్ ఏడిద, ఆమనీ తదితరులు నటిస్తున్నారు.



# దర్శకుడు శంకర్ కుమార్తె వివాహం

జెంటిల్‌మెన్ శంకర్ పెద్ద కుమార్తె ఐశ్వర్య శంకర్ వివా హం సహాయ దర్శకుడు అరుణ్కార్తీక్ తో ఘనంగా జరిగిం ది. చెన్నైలో జరిగిన ఈ వివా హానికి తెలుగు, తమిళ, హిందీ, మలయాళ చిత్రపరిశ్రమకు చెందిన పలువు రు సినీ ప్రముఖు లు హాజరయ్యా రు. రజనీ కాంత్, కమల్‌హాసన్, నయన, సూర్య, మణిర త్నం,సుహాసిని తదితరులు వివాహానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వరుడు తరుణ్ కార్తీక్ శంకర్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు.

## రామాలయ పునరుద్ధరణ

# కథలో 'రెండవ రామదాసు'

అది 1961. కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి. ఆయన మంత్రివర్గంలో కల్లూరి చంద్రమౌళి దేవాదాయ శాఖ మంత్రి. బ్రహ్మానందరెడ్డి గారి క్యాబినెట్‌లో రెండు గ్రూపులు ఉండేవి....

రామాలయ పునరుద్ధరణ కథలో 'రెండవ రామదాసు'

అది 1961. కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి. ఆయన మంత్రివర్గంలో కల్లూరి చంద్రమౌళి దేవాదాయ శాఖ మంత్రి. బ్రహ్మానందరెడ్డి గారి క్యాబినెట్‌లో రెండు గ్రూపులు ఉండేవి. ఒక దానికి నీలం సంజీవరెడ్డి నాయకత్వం వహిస్తే, రెండవ గ్రూపునకు దామోదరం సంజీవయ్య నాయకత్వం వహించేవారు.

హైదరాబాద్ స్థాయిలో నీలం సంజీవరెడ్డి గ్రూపునకు అల్లూరి సత్యనారాయణ నాయకత్వం వహించేవారు. కల్లూరి చంద్రమౌళి సంజీవయ్య గ్రూపులో ఉండేవారు. ఆయన 1961 లో దేవాదాయ శాఖ మంత్రిగా భద్రాచలం వచ్చారు. అప్పటి భక్త రామదాసు 265 ఏళ్ల కింద కట్టిన దేవాలయం శిథిలావస్థలో ఉన్నది. భద్రాచల పురప్రముఖులు, భక్తులు ఆయనను కలిసి, ఆలయ పునరుద్ధరణ చేపట్టమని ప్రార్థించారు.

దేవాలయంలో నిధులు లేవు. ఆదాయం కూడా తక్కువ. రాముడు శాంతమూర్తి. వేంకటేశ్వరస్వామికి భయపడినట్టు భక్తులు రాముడికి భయపడరు. తిరుపతి హుండీలో నోట్ల కట్టలు పడితే, భద్రాచలం హుండీలో చిల్లర డబ్బులు పడతాయి. దేవాలయ నిర్మాణం చేయాలంటే చాలా ధనం కావాలి. ప్రభుత్వ ధనం ఖర్చు చేయడానికి వీలులేదు. కాని, భద్రాచల రామాలయ పునర్నిర్మాణం కోసం కల్లూరి చంద్రమౌళి ఒక దృఢ సంకల్పం తీసుకున్నారు. వెంటనే కార్యాచరణకు నడుం బిగించారు.

ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ రామభక్తులు. తమ ఆరాధ్యదైవం రామునికి ఆలయం పునర్నిర్మించుకోలేరా? చంద్రమౌళి ఒక మంత్రిగా కాక, ఒక రామభక్తునిగా ప్రతి ఊరు, ప్రతి పట్టణం, ప్రతి దేవాలయానికీ తిరిగి, రామాలయ పునరుద్ధరణకు, విరాళాలు వసూలు చేయసాగారు. మీరు వింటే ఆశ్చర్యపోతారు. 1962లో భద్రాచల రామాలయ పునరుద్ధరణకు, ఆంధ్రదేశ ప్రజలు, దేవాలయాలు 22 లక్షల రూపాయల విరాళాలను వితరణగా సమర్పించారు. అంటే ఇప్పటి లెక్కలో 100 కోట్ల రూపాయలు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు భద్రాచల రాముడంటే అంత భక్తి!

మరి దేవాలయం తిరిగి కట్టాలి కదా! అది ఆషామాషీ విషయం కాదు. మంత్రి గారు చాలా మంది పండితులతో ఆలోచనలు చేశారు. వారంతా చెప్పిందేమిటంటే మీరు ఆగమ శాస్త్రవేత్తలతో సమావేశం ఏర్పాటుచేసి, దేవాలయం ఏ విధంగా కడితే బాగుంటుంది, గర్భాలయ కొలతలెంత, అర్ధ మంటపము, మహామంటపములు ఎంత ఉండాలి, దేవాలయ గోపురం ఎంత ఉండాలి, వగైరాలు నిర్ధారణ చెయ్యాల్సి ఉంటుంది అని సలహా ఇచ్చారు. ఆ విధంగా చంద్రమౌళి మంత్రి హోదాలో విజయవాడ కనకదుర్గ ఆలయంలో ఆగమ పండితులతో సమావేశమయ్యారు. భద్రాచల రాముడు స్వయంభూ. విగ్రహాన్ని కదిలించడానికి వీలులేదు. రోజూ జరిగే నిత్యపూజలు, అభిషేకాలు నైవేద్యాలకు ఆటంకం కలగడానికి వీలులేదు. అందుకని దేవుని విగ్రహాల చుట్టూ టెంపరరీగా పెల్లరు కట్టి, రోజువారి కార్యక్రమాలను ఆచరించాలి.

భద్రాచల రాముడి మూలవిరాట్టు ఎత్తు రెండు అడుగుల ఒక అంగుళం. కావున గర్భాలయ లోపలి కొలతలు విగ్రహానికి నాల్గింతలు అంటే ఎనిమిది అడుగుల నాలుగు అంగుళాలు ఉండాలి. ఇది ఆగమశాస్త్రంలో నిర్దేశించబడిన నిబద్ధత. దేవాలయం మొత్తం నిర్మాణం రాతి శిలలతో, శిల్పులతో చోళ సంప్రదాయంలో నిర్మించాలి. అప్పటికే కంచిపుర వాస్తువ్యుడైన గణపతి స్థపతిని పిలిపించి దేవాలయ స్థపతిగా నియమించారు. దేవాలయ కట్టడానికి ముందు పాత దేవాలయాన్ని పడగొట్టాలి కదా. రామదాసు కట్టిన దేవాలయ కొలతలు రికార్డులో నిక్షిప్తపరచడానికి అప్పటి ప్రభుత్వ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న ఒక ముస్లిం సూపర్‌వైజరును దేవాలయానికి పిలిపించారు. అయితే ఆయనను అర్చకులు గర్భగుడిలోకి రానీయలేదు. దాంతో ఆయన టేపు ఇచ్చి అర్చకులనే కొలతలు చెప్పమన్నారు. ఇక్కడ చెప్పాల్సిన విషయం ఏమిటంటే టేపు రింగు ఒక అంగుళం ఉంటుంది. ఇది అర్చకులకు తెలియదు. రింగులో వేలు దూర్చి, రామదాసు కట్టిన గర్భాలయం కొలతలు ఏడు అడుగుల పదకొండున్నర అంగుళాలుగా చెప్పారు. ఆ ముస్లిం సూపర్‌వైజరు ఆ కొలతలనే నోటు పుస్తకంలో నోట్ చేసుకున్నారు. తర్వాత శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీరామ విగ్రహాలు చుట్టూ ఇసుప రేకులతో షెడ్డు ఏర్పాటు చేసి దేవాలయాన్ని కూలగొట్టారు. ఆ ముస్లిం సూపర్‌వైజర్ నోట్ చేసిన కొలత తప్ప భక్త రామదాసు కట్టిన గుడి కొలతలు ఎక్కడా లేవు.



భద్రాచలంలో గోదావరి ఒడ్డున శిల్పినగరు ఏర్పాటు చేసి 400 మంది శిల్పులకు షెడ్లు వేయించి, దేవాలయం నిర్మాణం ప్రారంభించారు. పర్ణశాల వద్ద ఉన్న బండిరేవు క్వారీని దేవాలయ నిర్మాణానికి ఉపయోగించే శిలలుగా సెలక్టు చేసి, శిల్పినగరులో శిల్పులు, గణపతి స్థపతి ఆధ్వర్యంలో పని ప్రారంభించారు. సంవత్సరం గడిచిపోయింది. దాదాపు నాలుగు లక్షల వరకు వ్యయమైంది. శిల్పులు, వాళ్లు తయారుచేసిన కుడ్యపు శిలలను భద్రగిరి మీదకు తరలించి గుడి కట్టడం మొదలుపెట్టారు.

ఇక్కడ హైదరాబాద్‌లో వేడి మొదలైంది. సంజీవయ్య వర్గీయుడైన చంద్రమౌళికి పేరు రావడం బ్రహ్మానందరెడ్డి వర్గీయులకు కంటగింపు అయింది. వారు వెంటనే ఒక మీటింగు పెట్టి, బ్రాహ్మణ కులస్థుడైన నీలంరాజు వెంకట శేషయ్య, భాట్టం శ్రీరామమూర్తి, ముక్కు శర్మ ఇంకా కొంతమందిని సంప్రదించి, మీ కులస్థుడైన భక్త రామదాసు కట్టించిన రామా లయాన్ని, ఒక శూద్ర కులస్థుడైన (కమ్మ) చంద్రమౌళి కూలగొట్టి మళ్లీ కట్టడమేంటి, మీరందరూ ఏం చేస్తున్నారని ఎగదోశారు. ఇది రాజకీయ ఎత్తుగడ. బ్రాహ్మణ కులస్థులైన కొంతమంది పెద్దలు భద్రాచలం వచ్చి మీటింగులు పెట్టుకుని, ఏదైనా తప్పు దొరుకుతుందా అని ఎంక్వయిరీ చేయసాగారు. అప్పుడు వారికి ఎవరో గిట్టనివారొచ్చి, రామదాసు కట్టిన గుడి కొలతలు మార్చి చంద్రమౌళి సొంత కొలతలతో గుడి కడుతున్నారని, గర్భాలయ కొలత (7'%-%11 1/2") బదులు (8'%-%4") పెట్టి కొలతలు మార్చేశాడని ఏగదోశారు. నిప్పు రాజుకుంది. మరునాడు పేపర్లలో భద్రాచల రామాలయ గర్భాలయ కొలతలు మార్చి కడుతున్నారని, భద్రాచలం నుంచి రాముడు వెళ్లిపోయాడని, గుడి అపవిత్రమవుతున్నదని పెద్ద హెడ్డింగులతో ప్రచురించారు. భద్రాచలంలోని కమర్షియల్ టాక్స్‌లో పనిచేస్తున్న ఒక బ్రాహ్మణునితో శిబిరం వేయించి, నిరాహారదీక్ష ప్రారంభించారు. ఆంధ్రదేశమంతా అట్టుడికిపోయింది. సత్యాగ్రహ శిబిరానికి నలుమూలల నుంచి భక్తులు వచ్చి సత్యాగ్రహంలో పాల్గొనసాగారు. అగ్గి రాజుకుంది. మంటలు రాజధాని హైదరాబాద్ వరకు పాకాయి. ఒక వర్గం వారు అనుకున్న కార్యక్రమం నెరవేరింది.

వెంటనే ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, చంద్రమౌళిని ఆఫీసుకు పిలిపించుకుని 'ఏమిటీ గందరగోళం, ఈ గొడవ ఢిల్లీ వరకు పోయేట్టున్నది. దీనికి వివరణ కావాలి' అని కోరారు. దానికి చంద్రమౌళి 'అయ్యా ముఖ్యమంత్రిగారు, శిథిలావస్థలో ఉన్న భద్రాచల రామాలయాన్ని పునర్నిర్మించడానికి నేను ప్రభుత్వం మీద భారం పడకుండా భక్తుల విరాళాలతో పని ప్రారంభించాను. ఇందుకు ఆగమ శాస్త్రవేత్తలతో సమావేశం ఏర్పాటుచేసి, శాస్త్ర ప్రకారం నిర్దేశించిన విధంగా దేవాలయ నిర్మాణం జరుగుతోంది. గణపతి స్థపతి 400 మంది శిల్పులతో నిర్మాణం కొనసాగిస్తున్నారు. మీరు ఏ ఎంక్వయిరీ వేసుకున్నా నేను బద్ధుడనై ఉంటాను' అని సమాధానం చెప్పారు. వెంటనే ముఖ్యమంత్రి 'ఈ విషయాన్ని కంచి పీఠాధిపతికి ప్రభుత్వం తరపున నివేదిస్తాను. ఆయన నిర్ణయానికి మనం బద్ధులమై ఉందాం' అని ముగించారు.

వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొత్తం విషయం మీద కంచి పీఠాధిపతికి ఒక సమగ్ర నివేదికను పంపింది. అప్పటికే బ్రాహ్మణ శ్రేష్ఠులందరూ కంచికి చేరుకున్నారు. అప్పుడు కంచి పీఠాధిపతి చంద్రశేఖర స్వామివారు. ఆయన శాస్త్రాలన్నీ పరిశీలించారు. ఆగమ శాస్త్ర ప్రకారం మూలవిరాట్టు ఎత్తుకు నాలుగు రెట్లు అంటే 8'%-%4" కట్టడం శాస్త్ర సమ్మతం. కాని రామదాసు గారు కట్టిన ఆలయం 7'%-%11 1/2" కొలతలు అంటున్నారు. ఆయన బాగా ఆలోచించి తన జడ్జిమెంటు ఇచ్చారు. 'భద్రాచల రామాలయం ఇప్పుడు కడుతున్న కొలతల ప్రకారం (8'%-%4") ఆగమ శాస్త్ర ప్రకారం శాస్త్ర సమ్మతమే. కాని భక్త రామదాసు గారు పెట్టిన కొలతల ప్రకారం కడితే బాగుండేది'. కంచి స్వామివారి ఈ నిర్ణయం కల్లూరి చంద్రమౌళికి శరాఘాతంలా తగిలింది. ముఖ్యమంత్రికి పన్నీరు పోసినట్టయింది. వెంటనే చంద్రమౌళి మంత్రి పదవికి రాజీనామా చేసి, హైదరాబాద్ వెళ్లిపోయి అక్కడ తన పూర్వీకుల ఇంట్లో రాజకీయాలతో తెగతెంపులు చేసుకుని నివసించసాగారు.

కాని ఇక్కడ మనం తెలుసుకోవలసిన విషయం ఒకటి ఉంది. రామదాసు గారు ఆగమశాస్త్ర నిబద్ధతకు వ్యతిరేకంగా 7'%-%11 1/2" ప్రకారం దేవాలయం ఎందుకు కట్టారు? అదే వివరిస్తాను. రామదాసు కూడా దేవాలయాన్ని 8'%-%4" కొలతలతోనే కట్టారు. కాలక్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చిన మార్వాడీ భక్తులు, గర్భాలయంలో గోడలకు గ్రేజ్‌డ్ టైల్సు తమ సొంత ఖర్చుతోవేయించారు. అందువల్ల లోపలి కొలతలు తగ్గిపోయాయి. అంతేకాక అర్చకులు టేపులో రింగును 1" కింద లెక్కలోకి తీసుకోలేదు. ఈ వివాదం వల్ల ఒక నిబద్ధత గల రాజకీయవేత్త భక్త రామదాసుగారిలా పదవిని, ప్రతిష్ఠను కోల్పోవలసి వచ్చింది.

నేను భద్రాచలంలో సైటు ఇంజనీరుగా జాయిన్ అయిన సంవత్సరం తర్వాత, హైదరాబాద్‌లో పీవీ నర్సింహారావుగారి చాంబరులో సెక్రటేరియట్‌లో మీటింగు జరిగింది. అప్పుడు పీవీ గారు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి, కొండా వాసుదేవగారు ఎండోమెంటు కమిషనరు, భద్రాచల ఉద్ధరణ సంఘం అప్పటి కొత్త చైర్మన్ లక్కినేని నర్సయ్యగారితో సహా సభ్యులందరూ హాజరయ్యారు. దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మాదిరెడ్డి మాధవరావుగారితో సహా నేను కూడా హాజరయ్యాను. దేవాలయ గర్భాలయం 8'%-%4"తో తయారైంది. దాని లోపల మార్బులు స్లోన్సు తెప్పించి 7'%-%11 1/2" కొలతలకు లోపల అతికిస్తే సమస్య తీరిపోతుంది. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అప్పుడు రాజస్థాన్ మక్రానా నుంచి తెల్లని శ్రేష్ఠమైన మార్బుల్ పలకలు తెప్పించి గర్భాలయంలో 7'%-%11 1/2" కొలతలకు సరిపడా నేను దగ్గరుండి అతికించాను. ఆ విధంగా ఆ వివాదాన్ని అధిగమించాం.